RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 17 సెప్టెంబర్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:91

## వచ్చే రెండున్నరేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ లో అండర్ గ్రౌండ్ కేబులింగ్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం



గ్రేటర్ హైదరాబాద్ లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్ విధానంపై పలు ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు.

అండర్ గ్రౌండ్ కేబులింగ్ డీపీఆర్ తయారీకి సంబంధించి పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లిన అధికారులు.

అండర్ గ్రౌండ్ కేబులింగ్ తో పాటు ముందుగా కోర్ అర్బన్ రీజియన్ లో విద్యుత్ సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలని అధికారులకు సూచించిన సీఎం

ఓవర్ లోడ్ సమస్య తలెత్తకుండా లోడ్ రీప్లేస్మెంట్ చర్యలు చేపట్టాలన్న సీఎం

సబ్ స్టేషన్ కెపాసిటీ కంటే ఒక్క కనెక్షన్ కూడా ఎక్కువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన సీఎం

అవసరమైనచోట సబ్ స్టేషన్ సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించిన ముఖ్యమంత్రి

కోర్ అర్బన్ రీజియన్ లో ఎక్కడెక్కడ కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ల అవసరం ఉందో గుర్తించాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి

అర్బన్ ఏరియాలలో విద్యుత్ సబ్ స్టేషన్ లలో అధునాతన సాంకేతికను ఉపయోగించాలన్న సీఎం.

విద్యుత్ కేబుల్స్ తో పాటు ఇతర కేబుల్స్ కూడా అండర్ గ్రౌండ్ కేబులింగ్ వ్యవస్థను ఉపయోగించుకునేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం

బెంగుళూరుతో పాటు ఇతర రాష్ట్రాలలో అండర్ గ్రౌండ్ కేబులింగ్ ప్రాజెక్ట్ లను అధ్యయనం చేయాలని సూచించిన సీఎం

డిసెంబరులోగా అండర్ గ్రౌండ్ కేబులింగ్ కు ప్రాజెక్టుకు సంబంధించి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలన్న సీఎం

వచ్చే రెండున్నరేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ లో అండర్ గ్రౌండ్ కేబులింగ్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం

త్వరలో మహిళా పాలసీ ప్రకటిస్తాం... మంత్రులు సురేఖ, సీతక్క వార్తా 3 లో

## కమర్షియల్ టాక్స్ లో సర్కిల్ వారిగా ప్రగతిని సమీక్షించండి

### రిజిస్ట్రేషన్ శాఖలో ఆదాయం పెంపుపై 15 రోజుల్లో నివేదిక ఇవ్వండి

### ఆదాయ వనరుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



కమర్షియల్ టాక్స్ శాఖలో ఆదాయం పెంచేందుకు సర్కిల్ వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆ శాఖ ఉన్నతాధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఆదాయ వనరుల సమీకరణ సమావేశం సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుదిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. వివిధ రకాల వస్తువుల వారీగా సమీక్ష చేయాలని ఆదేశించారు. కమర్షియల్ టాక్స్ విభాగానికి సంబంధించి ఇతర రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసి ఆదాయం పెంపునకు మార్గాలు అన్వేషించాలి అన్నారు.

స్టాంప్స్ మరియు రెవె న్యూ శాఖలో ఆదాయం పెంపునకు గత సంవత్సరం వేసిన కమిటీ, ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టు పరిస్థితిపై డిప్యూటీ సీఎం సమీక్షించారు.

స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖతో ముడిపడి ఉన్న హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి, హౌసింగ్ బోర్డు వంటి ఇతర శాఖలను సమన్వయం చేసుకొని ప్రత్యేక సమావేశం నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆదాయం పెంచేందుకు అన్ని శాఖలను సమన్వయం చేసుకునే అంశాన్ని చీఫ్ సెక్రటరీ సీరియస్గా తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో ఆదాయం పెంపుదలకు సంబంధించి లోతుగా అధ్యయనం చేసి 15 రోజుల్లో నివేదిక తెప్పించాలని చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావును డిప్యూటీ సీఎం ఆదేశించారు.

రవాణా శాఖలో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోకపోవడానికి కారణాలు వాటిని అధిగమించేందుకు అలాంటి చర్యలు తీసుకోవాలి, అవసరమైతే ప్రత్యేక పాలసీ రూపొందిస్తామని మంత్రులు తెలిపారు. ఆదాయ వనరుల సమీక్ష సమావేశానికి వచ్చే ముందు అన్ని శాఖల ఉన్నతాధికారులు ఆయా శాఖలో ఆదాయం పెంపుదలకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఒక స్పష్టమైన నివేదికతో సమావేశానికి హాజరుకావాలని డిప్యూటీ సీఎం సూచించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ %ఖ% రిజ్వీ, స్టాప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్, కమర్షియల్ టాక్స్ కమిషనర్ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వ్యవసాయ సదస్సులో పాల్గొన్న మంత్రి తుమ్మల

సంవత్సరం కాలంలో తెలంగాన సాధించిన విజయాలను వివరించిన మంత్రి తుమ్మల

కేంద్ర ప్రాయోజిత పథకాలలో రాష్ట్రాలకు మరింత స్వేచ్ఛ కల్పించాలి మంత్రి తుమ్మల

రైతుల ఆదాయం పెరిగేలా పాలసీలలో మార్పులు, రూపకల్పన జరగాలి మంత్రి తుమ్మల

రైతుల ఆదాయం పెరుగుతుందా లేదా అనే విషయంపై తరుచుగా సర్వే నిర్వహించాలి మంత్రి తుమ్మల

తెలంగాణ విత్తన రంగానికి జాతీయ గుర్తింపు ఇవ్వాలి, ఎగుమతులకు ప్రోత్సాహకాలు అందించాలి మంత్రి తుమ్మల

విత్తన చట్టాన్ని పున:సమీక్షించి, నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు రూపొందించాలి మంత్రి తుమ్మల



ఢిల్లీలో గౌరవ కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రబీ అభియాన్ 2025 వ్యవసాయ సదస్సులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు పాల్గొన్నారు. ఈ సదస్సుకు పలు రాష్ట్రాల నుండి వ్యవసాయ మంత్రులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం "సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా"గా గుర్తింపు పొందిందని, దేశానికి అవసరమయ్యే విత్తనాల్లో దాదాపు 60 శాతం తెలంగాణ నుండే సరఫరా అవుతున్నాయని, అలాగే 20కుపైగా దేశాలకు విత్తనాల ఎగుమతి జరుగుతోందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో కూడా రాష్ట్రం ప్రత్యేక గుర్తింపు సాధించిందని, ప్రస్తుతం 1.5 లక్షల హెక్టార్లలో సాగు జరుగుతుండగా, దీన్ని త్వరలో 8 లక్షల హెక్టార్లకు విస్తరించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు.

రాష్ట్రంలో వరి, పత్తి, మొక్కజొన్న, కంది, సోయాబీన్, వేరుశెనగ, మిరప, పసుపు, సిరిధాన్యాలు వంటి పంటలు విస్తృతంగా పండుతున్నాయని, అందులో తాండూరు కంది, చాపట మిరప %+×% గుర్తింపు పొందాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా, రైతు బీమా, ఉచిత 24 గంటల విద్యుత్ సరఫరా, పంట రుణమాఫీ, ఇన్పుట్ సబ్సిడీలు వంటి పథకాలతో రైతులకు భద్రత, నమ్మకం కల్పించామని చెప్పారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 2,601 రైతు వేదికల ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహిస్తూ... దాదాపు 13 లక్షల మంది రైతులు, అందులో 3 లక్షల మహిళా రైతులు నేరుగా శాస్త్రవేత్తలు, అధికారులతో సంప్రదింపులు జరిపేలా అవకాశాలు కల్పించామని అన్నారు.

రాష్ట్ర అవసరాల నేపథ్యంలో, రబీ సీజన్లో యూరియా సహా ఎరువులను సమయానుసారంగా తగిన మోతాదులో సరఫరా జరగాలని, ఎరువుల కొనుగోలులో ఉన్న 25 శాతం పరిమితిని అన్ని పంటలకూ తొలగించాలని, జొన్న, మొక్కజొన్నలను ప్రైస్ సపోర్ట్ స్కీమ్లో చేర్చాలని ఆయన కేంద్రాన్ని అభ్యర్థించారు.

పామాయిల్ పై ప్రస్తుతం ఉన్న సబ్సిడీ 33 శాతం నుండి 50 శాతానికి పెంచి విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించాలని, తెలంగాణ విత్తన రంగానికి జాతీయ గుర్తింపు ఇవ్వాలని, ఎగుమతులకు ప్రోత్సాహకాలు అందించాలని కోరారు.

కేంద్ర ప్రాయోజిత పథకాలలో రాష్ట్రాలకు మరింత స్వేచ్ఛ కల్పించాలని, అనేక చిన్న చిన్న పథకాలకు బదులుగా సమన్వయం చేసి సరళీకృతం చేస్తే రైతులకు ఎక్కువ లబ్ధి చేకూరుతుందని సూచించారు. రైతు ఆదాయం పెరగేలా పాలసీలలో మార్పులు తీసుకురావాలని అన్నారు. %వీ+చీ=జు+ూ% లాగానే రైతుల ఆదాయం పెరుగుతోందా లేదా అన్న దానిపై తరచుగా సర్వేలు చేయాలని చెప్పారు.

ప్రస్తుతమున్న సబ్సిడీలతో నైట్రోజన్ ఎరువుల వాడకం పెరిగి భూమిలోని పోషకాల అసమతుల్యత పెరుగుతోందని, కాబట్టి ఎరువుల ధరలను సవ్యంగా ఉంచి సమతుల్య పోషకాల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. సీడ్ చట్టాన్ని పునఃసమీక్షించి నాణ్యత లేని విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలను తీసుకురావాలని ఆయన కోరారు.

పురోగామి విధానాలు, బలమైన పరిశోధన సంబంధాలు, రైతు స్నేహపూర్వక పథకాలు ఉంటే వ్యవసాయం లాభదాయకంగా, బలంగా, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడగలిగే రంగంగా మారుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు అన్నారు.

కేంద్రం సమయానుకూల సహకారం అందించడంతో పాటు జాతీయ స్థాయి సంస్కరణలతో భారత వ్యవసాయాన్ని మరింత సురక్షితంగా మార్చి అందరికీ ఆహార, పోషక భద్రతను అందించవచ్చని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## మరో పాస్ పోర్ట్ కేంద్రం అవసరం

### నగరంలో ఏర్పాటు చేసేలా కేంద్రం చొరవ చూపాలి "రాయదుర్గ్ పాస్ పోర్ట్ సేవా కేంద్రం" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ లో కొత్తగా మరో పాస్పోర్ట్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా కేంద్రం చొరవ చూపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. మంగళవారం రాయదుర్గ్ పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. నగరం నలువైపులా వేగంగా అభివృద్ధి చెందుతోందని, రోజురోజుకీ పెరుగుతున్న జనాభాకు మరింత మెరుగైన సేవలు అందాలంటే మరో పాస్పోర్ట్ సేవా కేంద్రం అవసరమని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఏటా దేశవ్యాప్తంగా సగటున కొత్త పాస్పోర్ట్ కోసం కోటి మందికి పైగా దరఖాస్తు చేసుకుంటున్నారని, ఇందులో తెలంగాణ వాటా సుమారు 11 లక్షల వరకు ఉంటుందన్నారు. గతంలో పాస్పోర్ట్ కోసం నెలల కొద్దీ నిరీక్షించాల్సి వచ్చేదని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. పాస్పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియను కేవలం మూడు రోజుల్లోనే పూర్తి చేస్తూ తెలంగాణ పోలీసులు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. సాంకేతికతను ఉపయోగించుకుని పౌర సేవలను సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటకే అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కొత్త పాస్ పోర్ట్ సేవా కేంద్రం నగర ప్రజలకు, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, సికింద్రాబాద్ ఆర్పీవో స్నేహజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

17 సెప్టెంబర్ 2025 బుధవారం

# ఓజోన్ రక్షతి రక్షితః

ఓజోన్ అనేది ఆక్సిజన్ ప్రత్యేక రూపం. ఇది మూడు ఆక్సిజన్ పరమాణువులతో ఏర్పడిన ప్రత్యేకమైన వాసన కలిగిన రంగులేని వాయువు. భూవాతావరణంలో స్ట్రాటోస్ఫియర్ పొరలో ఉండే ఓజోన్ వాయువు పొర అతినీల లోహిత కిరణాలను శోషించుకొని భూమిపైగల సమస్త జీవరాశిని కాపాడుతుంది. అందుకే ఓజోన్ పొరను భూమి కవచం లేదా భూమి గొడుగు అంటారు. ఇది నీటిలోని సూక్ష్మక్రిములను చంపడానికి, గాలిని శుభ్రపరచడానికి, ఆహార పదార్థాల రంగును పోగొట్టడానికి, ఆహార నిల్వలలో బ్యాక్టీరియా పెరుగకుండా కూడా ఉపయోగపడుతుంది. ఈ పొర కనుక లేకుంటే అతినీల లోహిత కిరణాలు నేరుగా భూమిపై పడి సమస్త జీవులు నశించిపోతాయి. మొక్కలలో పలు రకాల తెగుళ్ళు కలుగుతాయి. మానవునిలో చర్మరోగాలు, కంటి సమస్యలు, ఆస్తమా కాన్సర్ , శ్వాసకోశ వ్యాధులు, సంతాన సాఫల్యత తగ్గటంతోపాటు జీవవైవిధ్య నష్టం కలుగుతాయి.నానాటికీ పెరుగుతున్న మానవుడి పర్యావరణ విధ్వంసక చర్యలవల్ల కలిగే భూతాపంతో భూమి అగ్నిగోళంగా మారి ఓజోన్ పొర దెబ్బతింటున్నది. ఈ సమస్యలకు తోడు అంతరిక్ష ముప్పులు కూడా ఓజోన్ సంరక్షణకు కొత్త సవాలుగా మారుతున్నాయి. ఈ క్రమంలో భూమిపై సకల జీవుల సంరక్షణకు ఓజోన్ పొర పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలగురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి కెనడాలో 16 సెప్టెంబర్ 1987న జరిగిన మాంట్రియల్ ప్రోటోకాల్ ఒప్పందం జ్ఞాపకార్థం ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం (వరల్డ్ ఓజోన్ డే) ప్రతి సంవత్సరం 16 సెప్టెంబర్‌లో జరుపుకోవాలని 1994లో జరిగిన యుయన్ఓ సాధారణ అసెంబ్లీ సమావేశంలో నిర్ణయించబడింది. అడ్వాన్సింగ్ క్లైమేట్ యాక్షన్ అనే నినాదంతో ఓజోన్ దినోత్సవాన్ని జరుపుకొన్నాము. 2025లో జీవానికి ఓజోన్ (ఓజోన్ ఫర్ లైఫ్) అనే ఇతివృత్తంతో జరుపుకుంటున్నాము.

నలభై సంవత్సరాలుగా కొనసాగుతున్న ఓజోన్ పొర సంరక్షణ, నిబద్ధత చర్యలను ఈ థీమ్ నొక్కి చెబుతుంది. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా సైన్స్ నుండి గ్లోబల్ యాక్షన్ నినాదం ద్వారా శాస్త్రీయ ఆవిష్కరణలను ప్రపంచవ్యాప్త కార్యాచరణగా మార్చడం వాతావరణమార్పులు ఓజోన్ క్షీణత-పర్యవసానాలు చెట్ల పెంపకం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతాయి. పారిశ్రామిక విప్లవం కారణంగా మానవుని స్వార్థపూరిత వికృత చర్యల వలన ఆధునిక జీవనశైలితో ప్రకృతి పర్యావరణం దెబ్బతినడం తీవ్రతరమైంది. ఎయిర్ కండిషన్స్, రిఫ్రిజిరేటర్ ప్లాస్టిక్ ఫోమ్స్ దోమలను నాశనం చేసే కాయిల్స్, జెట్ బిళ్ళల అపరిమిత వినియోగం, డిటర్జెంట్ల ఉత్పత్తుల వల్ల ఏర్పడే క్లోరోఫ్లోరో కార్బన్లు, క్లోరోఫ్లోరో మిథేన్, ఒలటైల్ ఆర్గానిక్ సమ్మేళనాలు, హాలోకార్బన్లు, హైడ్రోకార్బన్లు ఏరోసాల్స్ పెస్టిసైడ్స్ ఓజోన్ పొరను ధ్వంసం చేస్తున్నాయి. అడవుల తగ్గింపు భూవినియోగంలో మార్పులు గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలు ఇ -వేస్టేజ్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం రేడియేషన్ కాలుష్యం తదితరాలు భూమిని కలుషితం చేస్తున్నాయి. దీని కారణంగా ఓజోన్ దెబ్బతిని పలుచబడుతున్నది.1975లో మొట్టమొదటి సారిగా అంటార్టికా ప్రాంతంలో ఓజోన్ పొర క్షీణించినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ సమస్యలకు తోడుగా అంతరిక్ష రాకెట్లలో ఉపయోగించే క్లోరిన్ అల్యూమినియం ఆక్సైడ్‌లు ఓజోన్ అణువులను విచ్ఛిన్నం చేస్తున్నాయి. వేల సంఖ్యలో తిరుగుతున్న ఉపగ్రహాలు రాకెట్ భాగాలు చివరికి అంతరిక్ష వ్యర్థాలుగా దహనం చెంది నైట్రస్ ఆక్సైడ్‌లు, క్లోరిన్‌లు విడుదలై ఓజోన్‌ను తగ్గిస్తున్నాయి. సూర్యుడి నుండి వచ్చే సోలార్ ఫ్లేర్స్ కాస్మిక్ కిరణాలు ఓజోన్ క్షీణతకు కారణమవుతున్నాయి. అంతరిక్ష పరిశోధనలో రాకెట్ల ఇంధనాల వల్ల ఉత్పత్తి అయ్యే గ్రీన్ హౌస్ వాయువులు ఓజోన్ పొరను బలహీన పరుస్తున్నట్లు పలు పర్యావరణ పరిశోధనలు తెలియజేస్తున్నాయి. కోపర్నికస్ అట్మాస్ఫియర్ మానిటరింగ్ సర్వీస్ నివేదిక -21 ప్రకారం అంటార్టికా ప్రాంతంలో 1974 నుండి 2021 వరకు 75% ఓజోన్ పొర దెబ్బ తింటున్నట్లు అంచనా. ఓజోన్ పొరను దెబ్బ తీసే పదార్థాలతో పాటు ఫర్ ఎవర్ కెమికల్స్ వంటి పదార్థాలను నియంత్రించాలని తాజాగా 2024 జులై 8 12 తేదీలలో కెనడాలోని మాంట్రియల్‌లో జరిగిన 46వ పార్టీస్ టు ది మాంట్రియల్ ప్రోటోకాల్ ఓపెన్ ఎండెడ్ వర్కింగ్ గ్రూప్ సమావేశం పేర్కొనడం గమనార్హం. ఓజోన్ పొర రక్షణలో భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలు కూడా ఎంతగానో కృషి చేస్తున్నాయి.

2030 నాటికి అభివృద్ధి చెందిన దేశాలు, 2040 నాటికి అభివృద్ధి చెందుతున్న దేశాలు వియన్నా కన్వెన్షన్ తీర్మానం -1985 అంశాలు అమలు పరచాలని నిర్ణయించాయి. క్లోరోఫ్లోరో కార్బన్లను తగ్గించేందుకు 197 దేశాలు కుదుర్చుకొన్న మాంట్రియాల్ ప్రోటోకాల్- 1987 ఒప్పందం ప్రపంచంలో ఒక విజయవంతమైన పర్యావరణ ఒప్పందంగా గుర్తింపు పొందింది. కిగాలీ- 2016 సవరణ ఒప్పందంలో హైడ్రోఫ్లోరో కార్బన్లను తగ్గించాలని నిర్ణయించడం పర్యావరణ పరిరక్షణలో ఒక మైలురాయిగా నిలిచింది. ప్రపంచ దేశాలు అమలు పరుస్తున్న పర్యావరణ హిత కార్యక్రమాల వల్ల 2045 నాటికి ఆర్కిటిక్ ప్రాంతంలో, 2066 నాటికి అంటార్టికా ప్రాంతంలో ఓజోన్ పొర పూర్తిగా కోలుకునే అవకాశం ఉందని యుఎన్ఓ పర్యావరణ కార్యక్రమం తాజా నివేదికలు తెలియజేస్తున్నాయి. ఓజోన్ సంరక్షణలో అంతర్జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా మన దేశం 2047 నాటికి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకోవడానికి అనేక పర్యావరణ హిత కార్యక్రమాలను చేపట్టి అమలు పరుస్తున్నది. భారత ప్రభుత్వం ఓజోన్ డిప్లెషన్ నిరోధక ప్రోగ్రాంను అమలు చేస్తున్నది. అనేక ఎకో ఫ్రెండ్లీ టెక్నాలజీ పథకాలను ప్రోత్సహిస్తున్నది. క్లోరో ఫ్లోరో కార్బన్‌లు, హాలోన్స్ హెచ్‌సిఎఫ్ సి-14 బి, కార్బన్ టెట్రాక్లోరైడ్ వంటి పదార్థాల వియోగం నిలిపివేసింది. 2030 నాటికి హెచ్‌సిఎఫ్‌సి పూర్తిగా నిర్మూలన జరుగుతుందని అంచనా వేయబడింది. 2021లో మన దేశం కిగాలి సవరణకు ఆమోదం తెలిపింది. 2045 నాటికి హెచ్‌ఎఫ్‌సిల వినియోగాన్ని 85% తగ్గించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా తక్కువ శితలీకరణ అవసరాలు పర్యావరణ హిత సాంకేతికాలు సహజ రిఫ్రిజిరేటర్లను ప్రోత్సహించే దిశగా ఇండియా కూలింగ్ యాక్షన్ ప్లాన్‌ను ప్రారంభించింది. సౌరశక్తితో నడిచే శీతలీకరణ పరికరాలపై పరిశోధనలు ముమ్మరం చేసి గ్రీన్ కూలింగ్ విప్లవాన్ని సృష్టించింది.శక్తిసామర్థ్యం ఎలెక్ట్రిక్ వాహనాలు గ్రీన్ హైడ్రోజన్ నెట్ జీరో- 2070లక్ష్యాలతో ఓజోన్ సంరక్షణను సమన్వయం చేసి వికసిత్ భారత్ దిశగా ముందుకు పయనిస్తుంది. ఓజోన్ సంరక్షణలో ప్రభుత్వాలతో పాటుగా పౌరసమాజం మరింత చిత్తశుద్ధితో కృషి చేయవలసిన అవసరం ఉంది. ఓజోన్ పొరను మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుంది అనే తాత్విక చింతనతో సకల జీవరాశుల ప్రకాశవంతమైన భవిష్యత్ కోసం పర్యావరణ హిత హరిత జీవనం (గ్రీన్ లివింగ్) గడపటానికి మానవుడి ప్రవర్తనలో సానుకూల మార్పులు రావాలి. అప్పుడే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సురక్షితమైన భూమిని అందించగలం.

# తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో...

## బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్... ప్రజా పాలన, తెలంగాణ పండుగలు, చరిత్ర, సంస్కృతి నేపథ్యంగా పోటీలు

## పోటీలో పాల్గొనేందుకు యువ సృజనశీలురకు ఆహ్వానం



హైదరాబాద్: తెలంగాణలోని యువ సృజనశీలురకు పట్టం కట్టేందుకు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ పేరిట పోటీలు నిర్వహించనుంది.

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం (మహిళలకు ఉచిత బస్సు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ తదితరాలు), తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిమ్స్, పాటల పోటీలు ఉంటాయి.

షార్ట్ ఫిలిమ్స్ నిడివి 3 నిమిషాలకు, పాటల వ్యవధి 5 నిమిషాలకు మించి ఉండకూడదు.

పోటీలకు సంబంధించిన అర్హతలు :

1. ఈ పోటీలో పాల్గొనే వారందరూ 40 ఏళ్ళ లోపు వయసు కలిగి ఉండాలి.
2. 4%ఖ% రిజల్యూషన్ కలిగి ఉండాలి.
3. షార్ట్ ఫిల్మ్/ వీడియో సాంగ్స్ ఏవైనా ఈ పోటీలలో సూచించిన 'థీమ్' ల పైనే ఉండాలి.
4. మీరు చేసిన వీడియోలు గతంలో ఎక్కడా ప్రదర్శించి ఉండకూడదు.
5. బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ కోసమే చిత్రీకరించినవై ఉండాలి

పోటీల్లో ఎంపికైన థీమ్స్‌కు

ప్రథమ బహుమతి - రూ.3 లక్షలు

ద్వితీయ బహుమతి - రూ.2 లక్షలు

తృతీయ బహుమతి - రూ.1 లక్ష

కన్సోలేషన్ బహుమతి - రూ. 20 వేలు (అయిదుగురికి) ఇవ్వడంతో పాటు విజేతలందరికీ ప్రశంసా పత్రం, జ్ఞాపిక ప్రదానం చేస్తారు.

నిర్దేశిత గడువులోగా వచ్చిన ఎంట్రీలను నిపుణులతో కూడిన జ్యూరీ వీక్షించి వివిధ కేటగిరీలలో ఎంపికలు పూర్తి చేస్తుంది.

ఎంట్రీలను ఈ కింది మెయిల్ ఐడీ

youngfilmmakerschallenge@gmail.com

లేదా

వాట్సాప్ నెంబర్ - 8125834009 (%ఔష్టఫ్రాూజూజూ ాఅశ్రీఎ%)కు పంపాలి

ఎంట్రీలను పంపించేందుకు తుది గడువు సెప్టెంబరు 30, 2025.

- దిల్ రాజు, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు సర్వ సన్నద్ధంగా ఉండాలి:

## నోడల్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ ఆదేశం



హైదరాబాద్, సెప్టెంబర్ 16, 2025: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికను సజావుగా, సమర్థవంతంగా నిర్వహించడానికి వీలుగా నోడల్ అధికారులు సర్వ సన్నద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ ఆదేశించారు.

మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణ పై జిల్లా ఎన్నికల అధికారి నోడల్ అధికారులతో ప్రాథమిక సన్నాహక సమావేశం నిర్వహించారు.

మ్యాన్ పవర్, ఈవిఎం, వివి ప్యాట్ రవాణా, శిక్షణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ప్రవర్తన నియమావళి, శాంతి భద్రతలు, వల్నరబులిటీ మ్యాపింగ్, జిల్లా సెక్యూరిటీ ప్లాన్, వ్యయ పర్యవేక్షణ, మీడియా కమ్యూనికేషన్, ఫిర్యాదుల పరిష్కారం, లైవ్ వెబ్ కాస్ట్, ఎస్.ఎం.ఎస్ మానిటరింగ్, కమ్యూనికేషన్ ప్లాన్, స్వీప్ యాక్టివిటీస్, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పన తదితర అంశాలపై సన్నద్ధతను సంబంధిత నోడల్ అధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లను మ్యాన్ పవర్ జాబితాలో ఉండకుండా చూడాలన్నారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం వ్యాప్తంగా ఓటర్ల అవగాహన కార్యక్రమాల కోసం EVM, VVPAT లను సిద్ధం చేయాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రాథమిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు.

స్వీప్ (SVEEP) కార్యకలాపాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. జోనల్ కమిషనర్లను స్వీప్ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. మీడియా కమ్యూనికేషన్ కోసం మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయాలన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నోడల్ అధికారులు తమ విధులు నిర్వర్తించాలని కమిషనర్ తెలిపారు. వారం రోజుల తర్వాత మరోసారి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహిస్తానని, నోడల్ అధికారులు తమ సన్నద్ధతను తెలిపే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

సమావేశంలో జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, శ్రీనివాస్ రెడ్డి, హేమంత్ కేశవ్ పాటిల్, హేమంత్ బోర?డే, రవి కిరణ్, అదనపు కమిషనర్లు అలివేలు మంగతాయారు, కె.వేణు గోపాల్, గీతా రాధిక, విజిలెన్స్ ఏ.ఎస్.పి సుదర్శన్, %జుఆ% డాక్టర్ అబ్దుల్ వకీల్, పి.ఆర్. ఎం. దశరథం తదితరులు హాజరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఆదిలాబాద్ జిల్లా నాయకులు..

## ఘర్ వాపసి షురూ...





టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఆదిలాబాద్ నాయకులు మంగళ వారం నాడు హైదరాబాద్ లో పలువురు ఆదిలాబాద్ జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

ఆదిలాబాద్ మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ.మార్కెట్ కమిటీ ఛైర్మన్ సంజీవరెడ్డి లు మంగళవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఇటీవల టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో పార్టీని వీడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరిగి కాంగ్రెస్ లో చేరాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన ప్రతిపాదనను కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన విషయం తెలిసిందే..

# జీఎస్టీ రేట్ల సవరణతో రాష్ట్రం ఐదు వేల కోట్ల ఆదాయం కోల్పోతుంది

# పేద, మధ్యతరగతి, రైతాంగ వర్గాల మేలు కోసం విధాన నిర్ణయం

## జీఎస్టీ రేట్ల తగ్గింపులో ప్రముఖ పాత్ర వహించాను

## తగ్గుతున్న వస్తువుల ధరలను వ్యాపారులు దుకాణాల ముందు ప్రదర్శించాలి

## వ్యాపారుల సమస్యలు చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారాలు తెరిచే ఉన్నాయి

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

జీఎస్టీ రేట్ల సవరణతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది 5వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోతుంది.. అయినప్పటికీ పేద, మధ్యతరగతి రైతాంగ కుటుంబాల మేలు కోసం జిఎస్టి రేషినేలైజేషన్ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ ఒక విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల విభాగంలో జీఎస్టీ రేట్ల సవరణ నేపథ్యంలో వ్యాపార వర్గాలతో డిప్యూటీ సీఎం ఇంట్రాక్షన్ కార్యక్రమం కమర్షియల్ టాక్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగింది.

సామాన్యులు, మధ్యతరగతి ప్రజల ఎదుగుదల కోసం ప్రజా ప్రభుత్వం ఐదువేల కోట్ల ఆదాయం కోల్పోతున్నప్పటికీ జీఎస్టీ రేట్ల సవరణ విధాన నిర్ణయంలో ప్రధాన భూమిక పోషించింది అన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ జీఎస్టీ కౌన్సిల్ సభ్యునిగా ప్రజల తరఫున నిర్ణయాలు తీసుకోవడంలో తాను ప్రముఖ పాత్ర వహిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. జీఎస్టీ రేట్ల సవరణ కోట్లాదిమందికి ఉపయోగపడే కార్యక్రమం అన్నారు.

సవరించిన రేట్లతో పెద్ద సంఖ్యలో వస్తువులు తక్కువ ధరలకు అందుబాటులోకి వస్తున్నాయి ఆ ఫలాలను ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం, వ్యాపారులు అందరిపైనా ఉంది అన్నారు. జీఎస్టీ లో సులభమైన విధానం తెచ్చేందుకు ఢిల్లీలో సుదీర్ఘ చర్చలు జరిగాయి, భేషజాలకు పోకుండా తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడతాయని తాను భావిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం, వ్యాపారులు కలిసి నడిస్తేనే ప్రగతి సాధ్యం అవుతుంది అన్నారు.

పనుల విధానం సరళంగా, సక్రమంగా ఉండాలని భావిస్తున్నట్టు తెలిపారు. వ్యాపారులు మనసు కష్ట పెట్టుకోకుండా రేట్ల సవరణ ద్వారా తగ్గిన వస్తువుల ధరల వాస్తవాలను ప్రజలకు తెలియచెప్పాలి అని డిప్యూటీ సీఎం కోరారు.

జీఎస్టీ రేట్ల రేషనలైజేషన్ తర్వాత, అంతకుముందు వివిధ వస్తువుల ధరలు ఏ విధంగా మార్పు జరిగిందో వ్యాపారులు తమ దుకాణాల ముందు సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా వివరంగా ప్రదర్శించాలని డిప్యూటీ సీఎం కోరారు.

జీఎస్టీ రేట్ల సవరణతో వ్యవసాయ రంగానికి అవసరమైన పరికరాల ధరలు, ఆహార ఉత్పత్తుల ధరలు గణనీయంగా తగ్గుతాయని అన్నారు.

సిమెంట్ జీఎస్టీ స్లాబ్ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు, ఫలితంగా సిమెంటు ధరలు తగ్గుతాయి అన్నారు. సిమెంటు ధరలు తగ్గడంతో నిర్మాణరంగం భారీగా పెరుగుదలకు అవకాశాలు ఏర్పడతాయి అని డిప్యూటీ సీఎం వివరించారు.

హైదరాబాద్ ఒక నగర రాజ్యాంగ మారుతుంది, రాష్ట్రవ్యాప్తంగా అర్బనైజేషన్ పెరుగుతుంది తద్వారా ఇన్ఫ్రారంగం వ్యాపారాన్ని వ్యవస్థీకృతం చేసుకోవడానికి ఉపయోగపడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. తగ్గుతున్న సిమెంటు ధరల వివరాలను వ్యాపారులు తమ దుకాణాల ముందు ప్రదర్శించాలని కోరారు.

%ుజ% (ఇన్పుట్ టాక్స్ క్రెడిట్) వాస్తవంగా వ్యాపారం చేసే వారికి ఇది ఉపయోగకరం అడ్డదారులు తొక్కే వారి వల్ల రాష్ట్ర ఆదాయానికి నష్టం చేకూరుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. నిబద్ధతతో స్వచ్ఛంగా వ్యాపారం చేసేవారు అడ్డదారులు తొక్కే వ్యాపారుల సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని డిప్యూటీ సీఎం వ్యాపారులను కోరారు.

వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం, రాష్ట్ర ప్రభుత్వ ద్వారాలు నిరంతరం తెరిచే ఉంటాయి అని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. వ్యాపారులు ప్రభుత్వం దృష్టికి తెచ్చే సమస్యలను చర్చించి పరిష్కరించి సులభతరమైన వ్యాపారం చేసుకునే అవకాశాన్ని రాష్ట్రవ్యాప్తంగా కల్పిస్తామని అన్నారు.

ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆదాయాన్ని కోల్పోతుంది, ప్రజలకు ఆ ఫలాలు చేరాలంటే వ్యాపారులు భాగస్వాములు కావాలని కోరాలంటూ సీఎం రేవంత్ రెడ్డి గారు యావత్



క్యాబినెట్ వారి అభిప్రాయంగా తెలియజేయాల్సిందిగా కోరారని డిప్యూటీ సీఎం వివరించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వీ, కమిషనర్ హరిత తదితరులు పాల్గొన్నారు. బీమా, డెయిరీ, ఎలక్ట్రానిక్స్ రంగాలకు చెందిన వ్యాపారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# త్వరలో మహిళా పాలసీ ప్రకటిస్తాం... మంత్రులు సురేఖ, సీతక్క

# సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం లోగో ఆవిష్కరణ





హైదరాబాద్,సెప్టెంబర్ 16 : సమాజంలో మహిళల పాత్ర కీలకమైనదని రాష్ట్ర మంత్రులు శ్రీమతి డి. అనసూయ సీతక్క, శ్రీమతి కొండా సురేఖ లు అన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు అందించే దిశలో పని చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రులు అభిప్రాయపడ్డారు.

మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన తెలంగాణ సెక్రటేరియట్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం లోగో ఆవిష్కరణ, సర్వ సభ్య సమావేశంలో రాష్ట్ర మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభ్యులుగా ఎన్నికైన మహిళ ఉద్యోగులచే ప్రమాణస్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి శ్రీమతి డి. అనసూయ సీతక్క మాట్లాడుతూ, మహిళలకు ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ విధి నిర్వహణలో అద్భుతంగా ప్రభుత్వ ఉద్యోగంలో రాణిస్తున్నారని, మహిళకు ఉద్యోగం అంటేనే అదనపు బాధ్యత, ఒకవైపు కుటుంబ బాధ్యతలు మరొకవైపు వృత్తి బాధ్యతలు.. రెండిటిని ఏకకాలంలో నెరవేర్చుతున్న మహిళా ఉద్యోగులను ప్రశంశించారు. కుటుంబ బాధ్యతలు, వృత్తి బాధ్యతల్లో మహిళలు నిత్యం ఒత్తిడిలకు గురువుతున్నారని, వారి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కూడా చూసుకోవాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించేందుకు మహిళ ఉద్యోగులందరితో ఈనెల 22న రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు ఇచ్చే సూచనలు, సలహాల మేరకు ఒక నూతన మహిళా పాలసీ(%ఔశీఎవఅ ూశీశ్రీఱషవ%)ని తేవడానికి పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

రాష్ట్రంలో మహిళా సంఘాలు 67 లక్షల మంది మహిళలతో పని చేస్తున్నాయని వివిధ రంగాలలో మహిళా స్వయం సహాయక బృందాలు అద్భుతాలు సృష్టిస్తున్నారని, ఇటీవలనే మహబూబ్ నగర్ జిల్లాలో పెట్రోల్ బంకుల నిర్వహణ ద్వారా కేవలం ఒక నెలలో 13 లక్షల రూపాయలు అర్జించారని అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు, పథకాలు విజయవంతం కావడానికి ప్రభుత్వ ఉద్యోగుల కృషి కీలకమని మంత్రి అభిప్రాయపడ్డారు.

తెలంగాణ సెక్రటేరియట్ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ను ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీమతి అనితా రామచంద్రన్, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కబ్జాకు ట్రబుల్ షూటర్ నయ స్కెచ్ ..

# సామా రామమోహన్ రెడ్డి




హైదరాబాద్ సెప్టెంబర్ 16 బిఆర్ఎస్ ను కబ్జా చేసేందుకు బిఆర్ఎస్ ట్రబుల్ షూటర్ హరీష్ రావు నయ స్కెచ్ కు కుట్ర పన్నారని పిసిసి అధికార ప్రతినిధి సామా రామమోహన్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కేటీఆర్ ను నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో జోనల్ ఆఫీసు కి పంపించే ప్రయత్నం కుత్రలోని బాగమే నని ఆయన పేర్కొన్నారు.జోనల్ ఆఫీసు కర్ణాటకలో ఉందని,ఈడి కేసులో హిరోయిన్ కేటీఆర్ మీద ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా కేటీఆర్ ను జైలుకు పంపే ప్రయత్నం చేశ్రుస్తున్నారని పేర్కొన్నారు. కేసిఆర్ కుటుంబంలో ఇప్పటికే ఒకరు బయటకి వెళ్లిపోయారు,బిఆర్ఎస్ బిగ్ వికెట్ అయిన కేటీఆర్ ను బయటకి పంపే ప్రయత్నం హరీష్ రావు చేస్తున్నారన్నారు.బిఆర్ఎస్ నాకౌట్ మ్యాచ్లో జరుగుతున్న ఇంట్రెస్టింగ్ పోరు లో టర్నింగ్ పాయింట్ కేటీఆర్ ఇష్యు అని బీజేపీ తాడు పట్టుకొని కేటీఆర్ ను ఇరికించే ప్రయత్నం హరీష్ రావు చేస్తున్నారన్నారు. దీనితో బీఆర్ఎస్ పార్టీ ఇంకా తెలంగాణ లో నిలబడదన్నారు.

# కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్

# ఘనంగా స్వాగతం



హైదరాబాద్ సెప్టెంబర్ 16 కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ మంగళవారం సాయంత్రం బేగంపేట ఎయిర్పోర్ట్ చేరుకున్నారు. బేగంపేట ఎయిర్పోర్ట్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎం రామచందర్ రావు , బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు %ు% పార్లమెంట్ సభ్యులు , డి కె అరుణ,బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ మరియు పార్లమెంట్ సభ్యులు, బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.




# ఆరోగ్యం



## టీ ఎక్కువగా తాగితే ఇంత డేంజరా?



టీలో కెఫిన్ ఉంటుందని మీకు తెలుసా..? ఇది మీకు నిద్రలేమి, ఆందోళన, విశ్రాంతి లేకపోవడం, భయానికి కారణమవుతుంది. ఇది శరీరానికి చాలా హానికరం. టీ ఎక్కువగా తాగడం వల్ల అసిడిటీ, గ్యాస్, కడుపు నొప్పి వస్తుంది. అలాగే, టీ ఎక్కువగా తాగడం వల్ల మీ జీర్ణక్రియలో చాలా సమస్యలు వస్తాయి. టీలో ఉండే టానిన్ శరీరంలో ఇనుము శోషణను తగ్గిస్తుంది. ఇది శరీరంలో హిమోగ్లోబిన్ లోపానికి దారితీస్తుంది. టీ ఒక మూత్రవిసర్జన కారకం. అంటే ఇది శరీరం అదనపు నీటిని బయటకు పంపుతుంది. ఇది నిర్జలీకరణానికి దారితీస్తుంది. టీలో అధిక మొత్తంలో కెఫిన్ ఉంటుంది. ఇది రక్తపోటును పెంచుతుంది. అధిక రక్తపోటు గుండె జబ్బులు, స్ట్రోక్, మూత్రపిండాల వ్యాధులకు కారణమవుతుంది. మీరు ఎక్కువగా టీ తాగితే, అది నెమ్మదిగా మీ ఆరోగ్యానికి హాని కలిగించడం ప్రారంభిస్తుంది. టీలోని టానిన్లు దంతాలను దెబ్బతీస్తాయి. దీనివల్ల అవి పసుపు రంగులోకి మారుతాయి. దంతక్షయానికి దారితీస్తాయి. టీలో ఉండే ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతుందని మీకు తెలుసా. ఇది శరీరానికి చాలా హాని కలిగిస్తుంది. టీ ఎక్కువగా తాగడం వల్ల శరీరంలోని ద్రవ సమతుల్యత దెబ్బతింటుంది. ఇది ఎముకలను బలహీనపరుస్తుంది. గర్భధారణ సమయంలో అధిక కెఫిన్ వినియోగం తల్లి, బిడ్డ ఆరోగ్యానికి ప్రమాదకరం. ఇది గర్భస్రావం లేదా తక్కువ బరువుతో కూడిన శిశువు జననానికి దారితీస్తుంది. టీ ఎక్కువగా తాగడం వల్ల శరీరానికి చాలా హాని కలుగుతుంది.

## ఈ అలవాట్లే గుండెపోటుకు అసలు కారణం..?



కూల్ డ్రింక్స్, డెజర్ట్‌లు, సాస్‌లు, ప్యాక్ చేసిన ఆహారాల్లో ఉండే ఈ చక్కెర రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచుతుంది. ఇది రక్త నాళాలలో వాపును పెంచి, నైట్రిక్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేసే ఎండోథెలియం అనే పొరను దెబ్బతీస్తుంది. పిండి పదార్థాలు: తెల్ల రొట్టె, క్రాకర్లు, పేస్ట్రీలలో ఉండే శుద్ధి చేసిన పిండి కూడా శరీరంలో చక్కెరలాగే పనిచేస్తుంది. ఇది కూడా రక్తంలో చక్కెరను పెంచి, నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. శుద్ధి చేసిన పిండిలో తృణధాన్యాలలో ఉండే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఏవీ ఉండవు. ఇది రక్త నాళాలకు మరింత హాని చేస్తుంది. ఇది ఎండోథెలియల్ పనితీరుకు నష్టం కలిగించడంతో పాటు నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. నూనెలు: సోయాబీన్, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు నూనెల వంటి పారిశ్రామిక నూనెలలో ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయి. వీటిని వేడి చేసినప్పుడు అవి విషపూరిత సమ్మేళనాలుగా మారి గుండెకు ప్రమాదం కలిగిస్తాయి. ధూమపానం: ధూమపానం గుండెకు ప్రమాదకరమని అందరికీ తెలుసు. పొగాకు పొగలోని రసాయనాలు నైట్రిక్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేసే ఎంజైమ్‌లను నాశనం చేస్తాయి. దీంతో శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలు బాగా పడిపోతాయి. మౌత్‌వాష్: నోటి పరిశుభ్రత కోసం వాడే యాంటీబ్యాక్టీరియల్ మౌత్‌వాష్‌లు నోటిలో ఉండే మంచి బ్యాక్టీరియాను చంపేస్తాయి. ఈ బ్యాక్టీరియా నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తికి సహాయపడుతుంది. అది లేకపోతే నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తి తగ్గి, రక్తపోటు పెరిగే ప్రమాదం ఉంటుంది. నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలను పెంచడానికి పాలకూర, బీట్‌రూట్, వెల్లుల్లి, ఉల్లిపాయలు, నిమ్మకాయలు, దానిమ్మ, డార్క్ చాక్లెట్ వంటివి ఎక్కువగా తినాలి. క్రమం తప్పకుండా వ్యాయామం, మంచి నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం,ధ్యానం చేయడం వంటివి మంచి ఫలితాలను ఇస్తాయి.

## ఇది నీరు కాదు అమృతం..



ప్రతి ఇంటి వంటగదిలో ఉండే జీలకర్ర కేవలం ఆహారానికి రుచిని మాత్రమే కాదు, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఒక చిన్న చిట్కాతో అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చు. ప్రతిరోజూ మనం ఎదుర్కొనే అజీర్తి, గ్యాస్, బరువు పెరగడం వంటి సమస్యలకు జీలకర్ర నీరు ఒక అద్భుతమైన ఔషధం. సాధారణంగా భారతీయ వంటగదిలో ఉండే జీలకర్రలో చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. క్రమం తప్పకుండా జీలకర్ర నీరు తాగితే అనేక ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి చాలా మంచివి. జీర్ణవ్యవస్థను ఇది మెరుగుపరుస్తుంది. అజీర్తి, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తుంది. జీవక్రియను వేగవంతం చేసి, కొవ్వును కరిగించడంలో కూడా ఇది సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక మంచి ఎంపిక. గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా ఇది ప్రభావం చూపుతుంది. రోజువారీ జీవితంలో ఎదురయ్యే కొన్ని చిన్న ఆరోగ్య సమస్యలకు జీలకర్ర నీరు తక్షణ పరిష్కారం ఇస్తుంది. భోజనం తర్వాత ఒక గ్లాసు జీలకర్ర నీరు తాగితే అజీర్తి తగ్గుతుంది. శరీరంలో వేడి ఎక్కువగా ఉన్నవారు ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీరు తాగితే చలువ చేస్తుంది. నిద్రలేమి సమస్య ఉంటే, రాత్రి పడుకునే ముందు తాగితే మంచి నిద్ర పడుతుంది. దగ్గు, జలుబుతో బాధపడేవారు, కొద్దిగా వేడి చేసిన జీలకర్ర నీరు తాగితే చాలా మంచిది. దీనిలో ఉండే గుణాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మలబద్ధకం సమస్యకు కూడా ఇది ఒక మంచి పరిష్కారం. జీలకర్రలో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. కాబట్టి రోజువారీ అలవాటుగా జీలకర్ర నీరు తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం.

## రోజు ఒక స్పూను ఈ గింజలు తింటే చాలు..



పొద్దుతిరుగుడు విత్తనాలు చాలా శక్తివంతమైనవి. కేవలం 30 గ్రాముల పొద్దుతిరుగుడు విత్తనాలలో 5.5 గ్రాముల ప్రోటీన్, 14 గ్రాముల ఆరోగ్యకరమైన కొవ్వు ఉంటుంది.ఇది కాకుండా, అనేక రకాల విటమిన్లు, జింక్, మాంగనీస్, రాగి, మెగ్నీషియం, ఇనుము, పాంతోతేనిక్ ఆమ్లం వంటి అంశాలు నిండి ఉంటాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఇతర విత్తనాల కంటే ఎక్కువ విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. క్యాన్సర్‌ను నివారించగల సామర్థ్యం - క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ వైద్యుల అభిప్రాయం ప్రకారం, పొద్దుతిరుగుడు విత్తనాలు క్యాన్సర్‌ను నివారించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ జు, ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి విముక్తిగా ఉంచుతాయి. అందువల్ల, మీరు పొద్దుతిరుగుడు విత్తనాలను క్రమం తప్పకుండా తీసుకుంటే, మీరు అనేక రకాల క్యాన్సర్‌ల నుండి రక్షించబడతారు. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది - పొద్దుతిరుగుడు విత్తనాలలో ఉండే విటమిన్ జు క్యాన్సర్ నిరోధకమే కాకుండా గుండెను బలంగా చేయడంలో కూడా చాలా శక్తివంతమైనది. ఇది గుండె నుండి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగిస్తుందని, ట్రైగ్లిజరైడ్‌లను కూడా తగ్గిస్తుందని అధ్యయనాలు నిరూపించాయి. ఇది గుండెలో మంటను నివారిస్తుంది. థైరాయిడ్ కు దివ్యౌషధం - థైరాయిడ్ లేదా ఆర్థరైటిస్ సమస్యలు ఉన్నవారు పొద్దుతిరుగుడు విత్తనాలను తీసుకోవాలి. పొద్దుతిరుగుడు విత్తనాలు వాపును తగ్గిస్తాయి. ఇది ఎముకలను బలపరుస్తుంది. కణాల పెరుగుదలకు సహాయపడుతుంది. ఈ విత్తనంలో సరైన మొత్తంలో అయోడిన్, సెలీనియం ఉంటాయి. ఇది థైరాయిడ్ హార్మోన్‌ను సమతుల్యం చేస్తుంది.డయాబెటిస్ నివారణ - పొద్దుతిరుగుడు విత్తనాలు డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. ఇది శరీరం నుండి ఆక్సీకరణ ఒత్తిడిని తొలగించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది- పొద్దుతిరుగుడు విత్తనాలలో అనేక రకాల ఖనిజాలు ఉంటాయి. వాటిలో మెగ్నీషియం, పాంటోథెనిక్ ఆమ్లం ఉన్నాయి. ఇవి కండరాల నొప్పులను తగ్గిస్తాయి. అందువల్ల, కండరాల సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను చిరుతిండిగా తినవచ్చు.

## ఎండిన రొయ్యలు తింటే ఎన్ని లాభాలు



తక్కువ ఖర్చుతో లెక్కలేనన్ని పోషకాలను కలిగి ఉన్న చేపలు వివిధ వ్యాధులకు కూడా ఔషధంగా పనిచేస్తాయి. అంతేకాదు.. ఎండిన చేపలు, రొయ్యలు ప్రోటీన్ అద్భుతమైన మూలం. ఇది ముఖ్యంగా తీరప్రాంత చేపలు తినే వారికి మంచి బలాన్ని ఇస్తుంది. ఎండు చేపలలో అధిక ప్రోటీన్ లభిస్తుంది. 100 గ్రాముల చేపలో 60%-%80 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది చేపల రకాన్ని బట్టి మారవచ్చు. అందువల్ల పోషకాహార లోపం ఉన్న పిల్లల పెరుగుదల, కండర ద్రవ్యరాశిని మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం, పెరుగుదలను ప్రేరేపించడం వంటి అనేక ఆరోగ్య సమస్యలకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఎండు రొయ్యల్లో ఖరీరానికి కావాల్సిన ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. కాల్షియం, ఐరన్, మేగ్నీషియం, ఫాస్పరస్, పోటాషియం, జింక్, సెలీనియం, అయోడిన్, రాగి, మాంగనీస్, సోడియం వంటి ఖనిజాలు మన ఆరోగ్యానికి అత్యవసరమైనవి. ఇవన్నీ ఎండు రొయ్యల్లో సమృద్ధిగా లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఎండురొయ్యల్లో విటమిన్ బి12, పొటాషియం, మెగ్నీషియం వున్నాయి. వారానికో పక్షానికో ఎండు రొయ్యలు తింటుంటే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎండు రొయ్యలను తినడం వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనాలలో ఒకటి బరువును తగ్గించడం. ఎండు రొయ్యలు తింటే అందులో ఉండే ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గి బరువు తగ్గుతారు. చిన్నరొయ్యల్లో విటమిన్లు, అయోడిన్, ప్రొటీన్లు, జింక్ పుష్కలంగా ఉంటాయి. బరువు తగ్గించుకునే ప్రయాణంలో ఉన్నవారు అదనపు పౌండ్లను తగ్గించుకోవాలని చూస్తున్న వారికి ఇవి మంచి ఎంపిక. జుట్టు కుదుళ్లు గట్టిగా వుంచడంలో ఎండు రొయ్యలు ఎంతో మేలు చేస్తాయి. రొయ్యల్లో వుండే సెలీనియం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్యయనాలు సూచించాయి. శరీరం రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో ఎండురొయ్యలు ఎంతో మేలు చేస్తాయి. రొయ్యల్లో అయోడిన్ కూడా కావాల్సినంతగా లభిస్తుంది. ఇది కూడా థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగుపరచడానికి దోహదపడుతుంది. ఎండు రొయ్యల్లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది. ఇది కండరాలు, చర్మం, ఇతర శరీర కణాల నిర్మాణానికి, మరమ్మతుకు సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రొయ్యల్లో లభించే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, వాపును తగ్గించడంలో సహాయపడతాయి.

## రాత్రి నిద్రకు ముందు నెయ్యితో అరికాళ్లకు మసాజ్ చేస్తే..

ఒకప్పుడు చాలా మంది ప్రతి రాత్రి పడుకునే ముందు తమ పాదాలకు నెయ్యి రాసుకునే పద్ధతిని అనుసరించేవారు. దీని వెనుక అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి మరీ. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడతాయి. కాబట్టి ఇది ఎలాంటి సమస్యలకు ప్రయోజనకరంగా ఉంటుంది? చాలా మందికి పడుకునే ముందు పాదాలను మసాజ్ చేసే అలవాటు ఉంటుంది. కొందరు కొబ్బరి నూనెతో చేస్తారు.. మరికొందరు నెయ్యితో చేస్తారు. ఈ రకమైన మసాజ్ చేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. నెయ్యితో పాదాలను మసాజ్ చేయడం వల్ల మరిన్ని ప్రయోజనాలు లభిస్తాయి. కానీ ఇటీవలి కాలంలో ఎవరూ ఈ పురాతన పద్ధతిపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. కానీ ఒకప్పుడు చాలా మంది ప్రతి రాత్రి పడుకునే ముందు తమ పాదాలకు నెయ్యి రాసుకునే పద్ధతిని అనుసరించేవారు. దీని వెనుక అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి మరీ. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడతాయి. కాబట్టి ఇది ఎలాంటి సమస్యలకు ప్రయోజనకరంగా ఉంటుంది? పాదాలకు నెయ్యి రాయడం వల్ల శరీరం నుంచి విషాన్ని బయటకు పంపి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. నెయ్యిలో ఉండే విటమిన్లు ూా, ఐ, జు మొదలైన పోషకాలు రోగనిరోధక శక్తిని మరింత పెంచడానికి పనిచేస్తాయి. ముఖ్యమైన కొవ్వు ఆమ్లాలు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడమే కాకుండా వ్యాధులు, ఇన్ఫెక్షన్లను నివారించడంలో కూడా సహాయపడతాయి. రోగనిరోధక శక్తి పెరిగినప్పుడు సీజనల్ జలుబు, ఫ్లూ వంటి అనేక సమస్యలు దూరంగా ఉంటాయి. పాదాలు ఎక్కువగా నేలపైనే ఉండటం వల్ల, పర్యావరణ కారకాల వల్ల చర్మం క్రమంగా పొడిగా, గరుకుగా మారుతుంది. నెయ్యి ఇటువంటి సమస్యలకు గొప్ప పరిష్కారం. ఇది తేమ లక్షణాలను కలిగి ఉంటుంది. చర్మానికి పోషణను అందిస్తుంది. ఇది చర్మాన్ని మృదువుగా చేస్తుంది. అంతేకాకుండా పగిలిన మడమలకు నెయ్యితో మసాజ్ చేయడం వల్ల పగిలిన మడమల రూపాన్ని కూడా తగ్గించవచ్చు. ఇది పాదాలపై చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఇందుకోసం ముందుగా పాదాలను గోరువెచ్చని నీటితో కడిగి ఆరబెట్టాలి. ఇవి పూర్తిగా ఆరిపోయాక కొంచెం నెయ్యిని తీసుకొని పాదాలకు అప్లై చేసి బాగా మసాజ్ చేయాలి. అరికాళ్ళపై ఉన్న నరాల చివరలు, రిఫ్లెక్సాలజీ పాయింట్లు మన శరీరంలోని వివిధ వ్యవస్థలు, అవయవాలకు అనుసంధానించబడి ఉంటాయి.



# క్రీడలు



## చదరంగంలో చరిత్ర సృష్టించిన వైశాలి రమేష్ బాబు



భారతీయ చదరంగ క్రీడాకారిణి రమేష్ బాబు వైశాలి చరిత్ర సృష్టించారు. ఆమె ఫిడే గ్రాండ్ స్విస్ టోర్నమెంట్‌లో వరుసగా రెండోసారి విజేతగా నిలిచారు. ఈ టోర్నమెంట్‌ను రెండుసార్లు గెలుచుకున్న మొదటి క్రీడాకారిణిగా వైశాలి రికార్డు సృష్టించారు.తన చివరి గేమ్‌ను మాజీ మహిళల ప్రపంచ ఛాంపియన్ టాన్ ఝోంగ్ యీతో డ్రా చేసుకుని వైశాలి ఈ ఘనత సాధించారు. ఈ అద్భుతమైన విజయంతో, ఆమె ప్రతిష్ఠాత్మకమైన క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో తన స్థానాన్ని ఖరారు చేసుకున్నారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనే అవకాశం పొందిన మూడవ భారత మహిళా క్రీడాకారిణిగా వైశాలి నిలిచారు. గతంలో కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్ ఈ టోర్నమెంట్‌కు అర్హత సాధించారు.

వైశాలి సాధించిన ఈ అరుదైన విజయానికి ప్రధాని నరేంద్ర మోడీ, ఆమె సోదరుడు, ప్రముఖ గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద అభినందనలు తెలిపారు. ప్రధాని మోడీ తన ఎక్స్ ఖాతాలో "అద్భుతమైన ఘనత. రమేష్ బాబు వైశాలికి అభినందనలు. ఆమె పట్టుదల, అంకితభావం ఆదర్శనీయం. ఆమె భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు" అని ట్వీట్ చేశారు. అదేవిధంగా, వైశాలి సోదరుడు ప్రజ్ఞానంద కూడా తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ "అక్కా, నాకు మీరు సాధించిన విజయంతో చాలా గర్వంగా ఉంది. టోర్నమెంట్ అంతటా మీరు చూపించిన ఆత్మవిశ్వాసం, సంకల్పం నిజంగా స్ఫూర్తిదాయకం" అంటూ ఆమెను కొనియాడారు.వైశాలి రికార్డు విజయం భారత చదరంగ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది. ఆమె విజయం యువ క్రీడాకారులకు గొప్ప ప్రేరణగా నిలుస్తుంది. ఈ విజయం భారత చదరంగానికి కొత్త ఊపునిస్తుంది అనడంలో సందేహం లేదు. ఆమె పట్టుదల, నిబద్ధతతో ప్రపంచ చదరంగంలో భారత కీర్తి ప్రతిష్టలను మరింత పెంచుతుందని ఆశిద్దాం. ఇక ఓపెన్ సెక్షన్‌లో, భారత స్టార్ ఆటగాడు అర్జున్ ఎరిగైసి క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు అర్హత సాధించలేకపోయారు. తన చివరి గేమ్‌ను విన్సెంట్ కేమర్‌తో డ్రా చేసుకోవడంతో అతడు ఈ అవకాశాన్ని కోల్పోయాడు. ఓపెన్ సెక్షన్‌లో అనీష్ గిరి, జర్మన్ గ్రాండ్ మాస్టర్ మథియాస్ బ్లూబామ్ క్యాండిడేట్స్‌కు అర్హత సాధించారు.

## ఐసీసీ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికైన టీమిండియా పేసర్ మహమ్మద్ సిరాజ్



ఇంగ్లాండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో అదరగొట్టిన టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు ఐసీసీ ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. ఆగస్టు నెలకు గానూ అతడు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా ఎంపికయ్యాడు. ఆగస్టులో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో అద్భుత ప్రదర్శనకు గాను హైదరాబాదీ పేసర్‌కు ఈ అవార్డు దక్కింది. ఓవల్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదో టెస్ట్‌లు సిరాజ్.. అద్భుత ప్రదర్శన చేశాడు. ఓటమి తప్పదనుకున్న దశ నుంచి టీమిండియాకు సంచలన విజయం అందించాడు. ఈ టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 46 ఓవర్లు బౌలింగ్ చేసిన సిరాజ్.. మొత్తంగా 9 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్‌లో తీవ్రమైన ఒత్తిడిలోనూ అద్భుతంగా బౌలింగ్ చేసి ఫైఫర్ నమోదు చేశాడు. మొత్తంగా ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఒక్క మ్యాచ్ కూడా మిస్ కాకుండా ఐదుకు ఐదు మ్యాచ్‌లు ఆడాడు. సిరీస్‌ను 2-2తో భారత్ సమం చేయడంలో కీలకపాత్ర పోషించాడు. మొత్తంగా ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో సిరాజ్ 23 వికెట్లు తీసి.. ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన పేసర్‌గా చరిత్ర సృష్టించాడు. ఓవరాల్‌గా 5 టెస్ట్‌లలో కలిపి అతడు 1000కి పైగా బంతులేశాడు. ఆగస్టు నెల కోసం ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది అవార్డ్ కోసం.. న్యూజిలాండ్‌కు చెందిన మాట్ హెన్రీ, వెస్టిండీస్ ఫాస్ట్ బౌలర్ జేడెన్ సీల్స్‌తో సిరాజ్ పోటీ పడ్డారు. వీరిద్దరిని వెనక్కి నెట్టి తన కెరీర్‌లో తొలిసారి ఈ అవార్డు అందుకున్నాడు. మొత్తంగా భారత్ నుంచి ఈ ఫీట్ సాధించిన 9వ ప్లేయర్‌గా నిలిచాడు. వచ్చే నెలలో వెస్టిండీస్‌తో జరగనున్న టెస్ట్ సిరీస్‌లో మహమ్మద్ సిరాజ్ ఆడనున్నాడు.

## ఆసియా కప్ 2025: యుఎఇకి తొలి విజయం



అబుదాబి: ఆసియాకప్‌లో భాగంగా సోమవారం ఒమన్‌తో జరిగిన గ్రూప్‌ఎ మ్యాచ్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) 42 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టోర్నీలో యుఎఇకి ఇదే తొలి విజయం కావడం విశేషం. ఇక ఒమన్ ఆడిన రెండు మ్యాచుల్లోనూ ఓటమి పాలైంది. మొదట బ్యాటింగ్ చేసిన యుఎఇ 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 172 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఓపెనర్లు అలీషాన్ షరాఫు, మహ్మద్ వసీం అద్భుత బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్నారు. ఇద్దరు ఒమన్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్కోరును పరిగెత్తించారు. దూకుడుగా బ్యాటింగ్ చేసిన అలీషాన్ షరాఫు 38 బంతుల్లోనే ఏడు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 51 పరుగులు చేశాడు. కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో అలరించిన వసీం 54 బంతుల్లో ఆరు ఫోర్లు, 3 సిక్సర్లతో 69 పరుగులు సాధించాడు. మహ్మద్ జోహెబ్ (21), హర్షిత్ కౌశిక్ (19) నాటౌట్ తమవంతు పాత్ర పోషించారు. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన ఒమన్ 18.4 ఓవర్లలో 130 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్‌గా దిగిన కెప్టెన్ జతిందర్ సింగ్ (20) పరుగులు చేసి ఔటయ్యాడు. ఆర్యన్ బిస్త్ (24), వినాయక్ శుక్లా (20), జితేన్ రామనంది (13), షకీల్ అహ్మద్ 14(నాటౌట్) మాత్రమే రెండంకెల స్కోరును అందుకున్నారు. యుఎఇ బౌలర్లలో జునేద్ నాలుగు, జవాదుల్లా, హైదర్ అలీ చెరో రెండు వికెట్లను పడగొట్టారు.

## పాక్‌తో మ్యాచ్ ఆడటం భారత ఆటగాళ్లకు ఇష్టంలేదు...



బాయ్‌కాట్ డిమాండ్‌ల మధ్య ఆసియాకప్ 2025 భారత్, పాకిస్థాన్ మ్యాచ్ జరిగింది. అయితే మ్యాచ్ సందర్భంగా మైదానంలో పలు ఆసక్తికర ఘటనలు జరిగాయి. టాస్ సమయంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘాకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. ఇక మ్యాచ్ పూర్తయ్యాక కూడా ఇదే జరిగింది. మ్యాచ్ పూర్తయ్యే సమయానికి క్రీజులో ఉన్న సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబె.. పాకిస్థాన్ ప్లేయర్లను పట్టించుకోకుండా నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోయారు. మిగతా ఆటగాళ్లు, స్టాఫ్ సైతం ఇదే ఫాలో అయ్యారు. పాక్‌తో మ్యాచ్ ఆడటం టీమిండియా ఆటగాళ్లకు ఇష్టం లేదని.. అందుకే మ్యాచ్ తర్వాత షేక్ హ్యాండ్ ఇవ్వలేదనే వార్తలు వినిపించాయి. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ సురేశ్ రైనా ఈ విషయంపై కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడటం భారత క్రికెటర్లకు అస్సలు ఇష్టం లేదని చెప్పుకొచ్చాడు.'నేనొక విషయం కచ్చితంగా చెప్పగలను. మీరు మన ఆటగాళ్లతో వ్యక్తిగతంగా మాట్లాడితే తమ అభిప్రాయం చెబుతారు (ఆసియాకప్‌లో పాకిస్థాన్ మ్యాచ్‌పై). నాకు తెలిసి ఆసియా కప్ 2025లో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడాలని ఉందా? లేదా? అనే ప్రశ్నకు.. ఆటగాళ్లంతా లేదని బదులిస్తారు. బీసీసీఐ కారణంగానే వారు మ్యాచ్ ఆడేందుకు ఒప్పుకున్నారు. నిజానికి పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడటం నన్ను బాధించింది. విజయం సాధించడం ఓకే.. కానీ మ్యాచ్ ఆడకుండా ఉండాల్సింది' అని సురైన్ రైనా వ్యాఖ్యానించాడు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. దీంతో ఇటీవల ఇండియా ఛాంపియన్స్ జట్టు.. పాకిస్థాన్ ఛాంపియన్స్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసింది. వరల్డ్ ఛాంపియన్స్ ఆఫ్ లెజెండ్స్ 2025లో భాగంగా ఇండియా ఛాంపియన్స్ లీగ్ స్టేజ్‌లో ఓసారి.. సెమీస్‌లో మరోసారి పాక్‌తో తలపడాల్సి వచ్చింది. కానీ సురేశ్ రైనా, హర్భజన్ సింగ్, యువరాజ్ సింగ్, శిఖర్ ధావన్ లాంటి ఇండియా ఛాంపియన్స్ జట్టులోని ప్లేయర్లు మ్యాచ్ ఆడకూడదని నిర్ణయించుకోవడం గమనార్హం.

## మొదటి బంతికే ఆట మరిచారు!



క్రీడా మైదానంలో పాకిస్తాన్‌ను భారత్ పటాపంచలు చేసింది. ఆసియా కప్ గ్రూప్ దశలో రెండో విజయం సాధించిన టీమ్ ఇండియా, సూపర్ ఫోర్‌లో స్థానం ఖాయం చేసుకుంది. మ్యాచ్ ఆరంభం నుంచే రెండు జట్ల మధ్య నైపుణ్యాల్లో గల తేడా స్పష్టంగా కనిపించింది.ఈ తేడాను భారత్ చక్కగా మైదానంలో రుజువు చేసింది. ఏకపక్షంగా సాగిన ఈ పోరులో పాకిస్తాన్‌కు ఇది ఒక రకంగా 'రియాలిటీ చెక్' అనే చెప్పాలి. టీ20 ఫార్మాట్ ఎలా ఆడాలో భారత ఆటగాళ్లు చూపించారు.జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగిన భారత్ తరపున, అభిషేక్ శర్మ మరియు తిలక్ వర్మ లాంటి యువ ఆటగాళ్లు దూకుడు చూపించారు. ఆరంభంలో రెండు వికెట్లు కోల్పోయినప్పటికీ, బ్యాటింగ్‌పై దాని ప్రభావం చూపలేదు.ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్, 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి కేవలం 127 పరుగులకే పరిమితమైంది. భారత్ ప్రత్యుత్తరంగా కేవలం 15.5 ఓవర్లలో మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి 131 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. 25 బంతులు మిగిలి ఉండగానే 7 వికెట్ల తేడాతో గెలవడం విశేషం.గత 14 మ్యాచ్‌లలో భారత్ 11 విజయాలు సాధించడం గమనార్హం. గతంలో హోరాహోరీగా ఉండే భారత్-పాక్ పోరు ఇప్పుడు పూర్తిగా భారత్ వైపు మొలిచినట్లు కనిపిస్తోంది. బ్యాటింగ్‌లోనూ, బౌలింగ్‌లోనూ పాక్ జట్టు చాలా వెనుకబడింది. అతిగా దూకుడు ప్రదర్శించేందుకు ప్రయత్నించి పాక్ బ్యాటర్లు తమే తప్పు చేసుకున్నారు. పాక్ బౌలింగ్ యూనిట్ కూడా నిరుత్సాహపరిచింది. భారత్ గిరుడైన మూడు వికెట్లలో రెండు సైమ్ అయ్యూబ్ తీసినవే.ఈ ఓటమిపై మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా సల్మాన్ అలీ ఆగా వంటి ఆటగాళ్ల ప్రదర్శనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "మ్యాచ్ గెలవాలంటే రన్స్ చేయాలి. సైమ్ అయ్యూబ్ తొందరపడకుండా, పిచ్‌ను బట్టి తొలి బంతిని ఆడాలి. మొదటి బంతి నుంచే అఫ్రిదీలా అవ్వాలని ప్రయత్నించడం సమంజసం కాదు" అని వ్యాఖ్యానించాడు.అదే విధంగా, బౌలింగ్ సెక్షన్‌పై కూడా అఫ్రిది అసంతృప్తి వ్యక్తం చేశాడు. ముఖ్య బౌలర్లకు విశ్రాంతి ఇచ్చినందుకు ఆయన తీవ్రంగా స్పందించాడు. "టాప్ ఫాస్ట్ బౌలర్లను బయట పెట్టి భారత్‌ను ఓడించడం సాధ్యం కాదు. ప్రస్తుత జట్టులో మ్యాచ్‌ను ఒంటరిగా గెలిపించగల ఒక్క గొప్ప బ్యాట్స్‌మన్ కూడా లేడు" అని అన్నారు.ఇక మ్యాచ్ అనంతర దృశ్యాలు కూడా ఆసక్తికరంగా మారాయి. పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన పర్యాటకుల విషయాన్ని మర్చిపోని సూర్యకుమార్ యాదవ్, పాకిస్తాన్‌పై గెలుపును భారత సైన్యానికి అంకితం చేశారు.

## మ్యాచ్ రిఫరీని తొలగించండి!



ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ ముగిసినా.. వివాదాలు మాత్రం సద్దుమణగటం లేదు. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో భారత్, పాక్‌లు గ్రూప్ దశ మ్యాచ్‌లో ఆదివారం తలపడ్డాయి. ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో గెలుపొందిన సంగతి తెలిసిందే. అయితే, భారత ప్రభుత్వం, బీసీసీఐ సూచనలతో టాస్ సమయంలో, మ్యాచ్ అనంతరం పాకిస్తాన్ ఆటగాళ్లతో భారత క్రికెటర్లు కరచాలనం చేయలేదు. టాస్ సమయంలో మ్యాచ్ రిఫరీ సమక్షంలో ఇరు జట్ల కెప్టెన్లు షేక్ హ్యాండ్స్ అనంతరమే.. టాస్ కాయిన్‌ను గాల్లోకి ఎగరేస్తారు. ఆదివారం నాటి భారత్, పాక్ మ్యాచ్‌లో అందుకు భిన్నంగా జరిగింది. భారత కెప్టెన్‌తో కరచాలనం చేసేందుకు ప్రయత్నం చేయవద్దని పాక్ కెప్టెన్ సల్మాన్ ఆగాకు మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ సూచించారని సమాచారం. ఈ విషయాన్ని పాక్ కెప్టెన్ టీమ్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన పీసీబీకి తెలియజేశాడు. ఐసీసీ క్రమశిక్షణా నియమావళి, క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించిన మ్యాచ్ రిఫరీని ఆసియా కప్ నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చీఫ్ మోషిన్ నక్వీ అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కి లేఖ రాశాడు. ఆసియా కప్ నిర్వహణలో ఐసీసీ పాత్ర ఉండదు. కానీ మ్యాచ్ అధికారుల కేటాయింపు, మార్పుల అంశం ఐసీసీ పరిధిలోకి వస్తుంది. ఆసియా కప్ ఆతిథ్య దేశం బీసీసీఐ సైతం పీసీబీ లేఖ అంశంలో స్పందించాల్సి ఉంటుంది. మ్యాచ్ రిఫరీపై వేటు వేయకుంటే.. పాకిస్తాన్ ఆసియా కప్ నుంచి వాకౌట్ చేసేందుకు సిద్ధమనే వార్తలు సైతం వస్తున్నాయి. మోషిన్ నక్వీ ప్రస్తుతం ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడిగానూ కొనసాగుతున్నారు.

సినిమా





# మీనా ఆవేదన..



90వ దశకంలో దక్షిణాది సినీ ప్రేక్షకులను ఒక ఊపు ఊపిన కథానాయిక.. మీనా. ఇటు తెలుగులో, అటు తమిళంలో ఆమె అప్పటి టాప్ స్టార్లందరితోనూ సినిమాలు చేశారు. స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. కెరీర్లో బిజీగా ఉండగానే ఆమె విద్యాసాగర్ అనే వ్యాపారవేత్తను పెళ్లి చేసుకుని వ్యక్తిగత జీవితంలో స్థిరపడ్డారు. వీరికి ఓ అమ్మాయి పుట్టింది. తన పేరు.. నైనిక. తమిళ బ్లాక్‌బస్టర్ మూవీ 'తెరి'లో ఆ పాప కీలక పాత్ర పోషించింది. ఐతే మూడేళ్ల కిందట మీనా కుటుంబంలో పెను విషాదం చోటు చేసుకుంది. అనారోగ్యంతో ఆమె భర్త చనిపోయారు. ఐతే భర్త చనిపోయిన కొన్ని రోజులకే తాను రెండో పెళ్లి చేసుకుంటున్నట్లు వార్తలు రావడం.. ఆ తర్వాత కూడా అవి కొనసాగడం తనకు తీవ్ర మనోవేదన కలిగించినట్లు మీనా చెప్పారు. జీ తెలుగు కోసం సీనియర్ నటుడు జగపతిబాబు నిర్వహిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోల ో పాల్గొన్న మీనా.. ఈ విషయమై మాట్లాడారు. "నేను నటిగా బిజీగా ఉండగానే పెళ్లి చేసుకున్నా. ఐతే దురదృష్టవశాత్తూ నా భర్త 2022లో చనిపోయారు. ఆయన చనిపోయిన వారానికే నేను రెండో పెళ్లి చేసుకుంటున్నట్లు మీడియాలో, సోషల్ మీడియాలో రాశారు. వాళ్లకు కుటుంబాలు ఉండవా, ఇలా రాస్తున్నారేంటి అని చాలా బాధ పడ్డాను. ఆ తర్వాత ఏ నటుడు విడాకులు తీసుకున్నా.. నాతో పెళ్లి అని రాసేవారు. అలాంటి వార్తలు చూసి అసహ్యం పుట్టింది" అని మీనా ఆవేదనగా మాట్లాడారు. తన కెరీర్ ఆరంభంలో నిర్మాతల కష్టం చూసి చాలా తక్కువ పారితోషకాలకు సినిమాలు చేశానని.. కానీ ఆ సినిమాలు పెద్ద హిట్టయినా తనను పట్టించుకునేవారు కాదని మీనా చెప్పింది.

# బెల్లంకొండ నమ్మకం నిలబడింది



విడుదలకు ముందు ప్రతి ఒక్కరూ తమ సినిమా గురించి గొప్పగా మాట్లాడేవాళ్లే. ఐతే ఆ మాటలకు, సినిమాలో ఉన్న కంటెంట్‌కు అన్నిసార్లూ పొంతన కుదరదు. అంచనాల కంటే తక్కువ ఉన్న సినిమాలే ఎక్కువగా వస్తుంటాయి. టాలీవుడ్ యువ కథానాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ తన కొత్త చిత్రం కిష్కింధపురి మీద ఎక్కడ లేని కాన్ఫిడెన్స్ చూపించాడు. రాక్షసుడు ను మించిన సినిమా అని.. కచ్చితంగా ఇది బ్లాక్ బస్టర్ అవుతుందని.. కిష్కింధపురి-2 కోసం ప్రేక్షకులు అడుగుతారని విడుదలకు ముందు అతను వ్యాఖ్యానించాడు. నిర్మాత కూడా ఎంతో నమ్మకంగా పెయిడ్ ప్రిమియర్స్ కూడా పెద్ద సంఖ్యలో వేశారు. అప్పుడు టాక్ బాగానే వచ్చింది. ఐతే తొలి రోజు ఈ చిత్రానికి ఆశించిన రివ్యూలు మాత్రం రాలేదు. చాలా వరకు యావరేజ్ రివ్యూలు, రేటింగ్‌లతో సరిపెట్టారు క్రిటిక్స్. టాక్ కూడా కొంచెం మిక్స్‌డ్ గా వచ్చింది. దీనికి తోడు పోటీగా వచ్చిన మిరాయ్‌కి అదిరిపోయే రివ్యూలు, టాక్ రావడంతో తొలి రోజు కిష్కింధపురి పెద్దగా డిస్కషన్లలో లేదు. ఈ నేపథ్యంలో బాక్సాఫీస్ దగ్గర కిష్కింధపురి ఏమాత్రం నిలబడుతుందో అన్న సందేహాలు కలిగాయి. కానీ రివ్యూలను, డివైడ్ టాక్‌ను జయిస్తూ ఈ సినిమా రెండో రోజు మంచి ఆక్యుపెన్సీలతో రన్ అయింది. హైదరాబాద్ సహా పెద్ద సిటీల్లో పెద్ద ఎత్తున హౌస్ ఫుల్స్ పడ్డాయి. బి, సి సెంటర్లలో బెల్లంకొండ శ్రీనివాస్‌కు ఉన్న ఫాలోయింగ్ సినిమాకు ప్లస్ అయింది. మిరాయ్ పోటీని తట్టుకుని ఈ సినిమా మంచి వసూళ్లు సాధించింది. ఆదివారం కూడా సినిమా అంచనాలను మించి పెర్ఫామ్ చేసింది. వీకెండ్లో కిష్కింధపురికి రూ.12కోట్ల మేర గ్రాస్ వసూళ్లు రావడం విశేషం. సోమవారం ఆక్యుపెన్సీలు తగ్గినా.. డ్రాప్ మరీ ఎక్కువ అయితే లేదు. సినిమా బాక్సాఫీస్ దగ్గర సక్సెస్‌ఫుల్‌గా నిలబడిందనడంలో సందేహం లేదు. ఈ సినిమాను రూ.32 కోట్ల బడ్జెట్లో రూపొందించారు. బెల్లంకొండ శ్రీనివాస్‌కు హిందీలో ఉన్న ఫాలోయింగ్ దృష్ట్యా డిజిటల రైట్స్ రూపంలోనే 80 శాతం మేర పెట్టుబడి వెనక్కి వచ్చేసింది. థియేట్రికల్ హక్కులను రూ.10 కోట్ల లోపే అమ్మారు. సినిమా బ్రేక్ ఈవెన్ కావడం, లాభాలు అందించడం ఖాయంగా కనిపిస్తోంది. మొత్తానికి కిష్కింధపురిపై బెల్లంకొండ పెట్టుకున్న నమ్మకం నిలబడిందనే చెప్పాలి.

# వేగం వద్దంటున్న తేజ సజ్జ?




హనుమాన్ బ్లాక్ బస్టర్ తర్వాత ఏడాదిన్నర పైగా గ్యాప్ తీసుకున్న తేజ సజ్జకు ఆ నిరీక్షణకు తగ్గ ఫలితమే దొరికింది. మిరాయ్ రూపంలో మరో ఘనవిజయం సొంతం చేసుకోవడంతో పాటు హిందీ మార్కెట్ మరింత బలపడే దిశగా కరణ్ జోహార్ చేసిన డిస్ట్రిబ్యూషన్ మంచి ఫలితాలు ఇస్తోంది. బాలీవుడ్ లో ఓపెనింగ్స్ రావడానికి కీలకంగా వ్యవహరించే వన్ ప్లస్ వన్ లాంటి పద్దతులను మిరాయ్ కి ఆపాదించడం ద్వారా వీకెండ్ వసూళ్లను పెంచడంలో కరణ్ పోషించిన పాత్ర చాలా ఉంది. సైయారాకు యష్ రాజ్ ఫిలిమ్స్ ఇదే స్ట్రాటజీతో సక్సెస్ అందుకోగా ఇప్పుడు మిరాయ్ కూడా అదే దారిలో వెళ్లేందుకు రూటు వేసుకుంది. ఇప్పుడు తేజ సజ్జ నెక్స్ట్ జాంబీ రెడ్డి 2కి రెడీ అవుతున్నాడు. దీన్ని కూడా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. అయితే ఇప్పటిదాకా దర్శకుడు ఎవరో వెల్లడించలేదు.లీక్స్ అయితే రానా నాయుడు ఫేమ్ సుపర్న వర్మ అంటున్నాయి కానీ కన్ఫర్మ్ గా ఏదీ తెలియలేదు. ఎప్పుడు స్టార్ట్ అయినా 2027 సంక్రాంతి రిలీజ్ అన్నారు కాబట్టి ఇంకా చాలా టైం ఉంది. విజువల్ ఎఫెక్ట్స్, క్వాలిటీ దృష్ట్యా ఖచ్చితంగా అంత టైం లోపల పూర్తవుతుందా అంటే గ్యారెంటీగా చెప్పలేం. మిరాయ్ సైతం రెండు మూడు వాయిదాల తర్వాత సెప్టెంబర్ తీసుకుంది. మరి జాంబీ రెడ్డి 2కి ఎంత సమయం పడుతుందో ఇప్పటికిప్పుడు చెప్పలేం. మార్కెట్, ఇమేజ్ పెంచుకోవడానికి తేజ సజ్జ తీసుకుంటున్న జాగ్రత్తలు మంచివే కానీ ఇలా రెండేళ్లకో సినిమా అంటే కెరీర్ పరంగా నెమ్మదితనం పెరిగిపోయే ప్రమాదముంది. ఎలాగూ టయర్ 1 స్టార్లు ఇంతకన్నా త్వరగా సినిమాలు చేయలేకపోతున్నారు.

# దిశా పటానీకి హామీ ఇచ్చిన సిఎం



ఇటీవల నటి దిశా పటానీ ఇంటి ముందు కాల్పుల ఘటన కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ విషయంలో నటి కుటుంబానికి ఉత్తర్‌ప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ హామీ ఇచ్చారు. కాల్పుల ఘటనపై సిఎం ఆరా తీశారు. దిశా తండ్రికి సిఎం ఫోన్ చేసి కాల్పులకు పాల్పడిన వారిని కచ్చితంగా పట్టుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని దిశా తండ్రి జగదీష్ వెల్లడించారు. "యోగి ఆదిత్యనాథ్ మాకు ఫోన్ చేశారు. మా కుటుంబానికి ధైర్యం ఇచ్చారు. రాష్ట్రం మొత్తం మాకు అండగా ఉంటుందని తెలిపారు. మాకు పూర్తి భద్రత ఇస్తానని అన్నారు. ఈ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయమని తెలిపారు. ఈ చర్యకు పాల్పడిన వారు అండర్‌గ్రౌండ్‌లో దాక్కున్న పట్టుకుంటామని హామీ ఇచ్చారు" అని జగదీష్ తెలిపారు. అసలేం జరిగిందంటే.. బరేలీలోని దిశా పటానీ ఇంటి ముందు సెప్టెంబర్ 12న కాల్పులు చోటు చేసుకున్నాయి. ఓ వర్గం మనోభావాలు దెబ్బతినేలా దిశా సోదరి ఖుష్బూ వ్యాఖ్యలు చేశారనే కారణంగా ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ కాల్పులు తామే జరిపినట్లు గోల్డీ బ్రార్ గ్యాంగ్ ప్రకటించింది. మాజీ ఆర్మీ అధికారిణిగా పని చేసిన ఖుష్బూ ప్రస్తుతం ఫిట్‌నెస్ ట్రైనర్‌గా పని చేస్తున్నారు.

# 'భద్రకాళి' మంచి పొలిటికల్ థ్రిల్లర్..



హీరో విజయ్ ఆంటోనీ 'మార్గన్' విజయం తర్వాత మరో పవర్‌ఫుల్ ప్రా జెక్ట్ 'భద్రకాళి'తో వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వం త్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్.. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియాతో కలిసి గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. 'భద్రకాళి' సెప్టెంబర్ 19న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ.. "భద్రకాళి సినిమాకు అరుణ్ ప్రభు లాంటి డైరెక్టర్‌తో వర్క్ చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. కచ్చితంగా ఈ సినిమా అందరికీ కనెక్ట్ అవుతుంది" అని అన్నారు. నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ భద్రకాళి సినిమాని తెలుగు రాష్ట్రాల్లో డిస్ట్రిబ్యూట్ చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. డైరెక్టర్ అరుణ్ ప్రభు మాట్లాడుతూ.. "ఇది మంచి పొలిటికల్ థ్రిల్లర్. ఇది ఏ రాష్ట్రానికో దేశానికి సంబంధించిన పాలిటిక్స్ కాదు. ఇది పీపుల్ పాలిటిక్స్. అందరికీ సినిమా నచ్చుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత రామాంజనేయులు, హీరోయిన్లు తృప్తి రవీంద్ర, రియా, రచయిత భాష శ్రీ పాల్గొన్నారు.

# అందుకే అవకాశాలు రావట్లేదు..



ఒకప్పుడు బాలీవుడ్‌ను ఏలిన బ్యూటీ క్వీన్ అమీషా పటేల్.. సడెన్‌గా డిజప్పియర్ అయింది. తెలుగులో బద్రి, నాని లాంటి సినిమాల్లో మెరిసి.. అందానికే అందం నిర్వచనం గురించి చెప్పిందనే ప్రశంసలు అందుకుంది. ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. కానీ ఆ తర్వాత కనిపించలేదు. చాలా ఏళ్ల తర్వాత 'గదర్ 2'లో కనిపించిన ఆమె.. అవకాశాలు ఎందుకు రాలేదో చెప్పుకొచ్చింది. బాలీవుడ్ తనను ఎందుకు వేరుగా చూస్తుందో వివరించింది. బాలీవుడ్ ఇన్‌సైడర్స్ తనను ఇష్టపడరని.. కారణం పాత్రల కోసం పడుకునే క్యారెక్టర్ తనది కాదని చెప్పింది అమీషా. మందు తాగనని, పార్టీలకు హాజరు కానని.. అందుకే అవుట్ సైడర్‌గా ట్రీట్ చేస్తారని, ఈ కారణంగా చాలా అవకాశాలను కోల్పోయానని తెలిపింది. సాధారణ హీరోయిన్ల మాదిరిగా రాజీపడకుండా.. ఇందుకు విరుద్ధంగా ఉండటంతో ఇండస్ట్రీ నుంచి వెలివేశారని, ఇప్పటికీ ఛాన్స్‌లు రావట్లేదని వివరించింది. ఇండైరెక్ట్‌గా నెపోటిజం, ఫేవరెట్‌నెస్ గురించి కామెంట్స్ చేసిన ఆమె.. ప్రతిభ, ప్రేక్షకుల మద్దతుతో ముందుకు సాగుతానని చెప్పింది.

### తల్లి అయిన ఫేమస్ ఫోక్ సింగర్..

బిహార్ ఫేమస్ ఫోక్ సింగర్ దేవి పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. అది కూడా పెళ్లి కాకుండానే కావడం విశేషం. ఉత్తరాఖండ్ రిషికేశ్ ఏమ్స్ హాస్పిటల్‌లో బేబీ బాయ్‌కు వెల్‌కమ్ చెప్పింది. ఐవీఎఫ్ టెక్నాలజీ ద్వారా ఇదంతా సాధ్యం కాగా జర్మన్ స్పెర్మ్ బ్యాంక్ నుంచి డోనార్ స్పెడ్ వినియోగించారు. ఈ టెక్నాలజీ ద్వారా తల్లి కావాలన్న కల నెరవేర్చుకున్న దేవి.. తనకు పెళ్లిపై నమ్మకం లేదని, కానీ సైన్స్ తనకు తల్లి అయ్యే హక్కు, అవకాశాన్ని ఇచ్చిందని తెలిపింది. దీంతో ఇంత పెద్ద స్టెప్ తీసుకోవడం, సింగిల్ మదర్‌హుడ్ జర్నీని సొసైటీ యాక్సెప్ట్ చేయడంపై పెద్ద చర్చ జరుగుతోంది. ట్రెడిషనల్ ఫ్రేమ్ వర్క్ నుంచి ఈ నిర్ణయం తీసుకున్న దేవి స్త్రీలకు స్ఫూర్తిగా మారొచ్చు. దీన్ని ఉమెన్స్ ఫ్రీడమ్ సెలబ్రేట్ చేసుకునే ఇన్సిడెంట్‌గా ట్రీట్ చేయొచ్చు. కానీ మరో వర్గం మాత్రం ఈ విషయాన్ని తప్పు పడుతోంది. కుటుంబ విలువల గురించి ప్రశ్నిస్తుంది. ఏదేమైనా ఒకవేళ మెజారిటీ మహిళలు ఇలాంటి నిర్ణయమే తీసుకుంటే పురుషుడి పాత్ర ఏంటి? రిలేషన్ షిప్స్ సంగతి ఏంటి? ఇకపై ప్రేమ, బాధ్యత, స్వేచ్ఛ అనేవి సైన్స్, సెన్సిటివిటీతో బ్యాలెన్స్ చేయబడుతాయా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.



# వ్యాపారం



## స్వల్ప నష్టాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్లలో ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న లాభాలకు సోమవారం బ్రేక్ పడింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశం జరగనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండటంతో ప్రధాన సూచీలు స్వల్ప నష్టాలతో ఫ్లాట్‌గా ముగిశాయి. అయితే, జీఎస్టీ సంస్కరణల కారణంగా దేశీయ వినియోగం బలంగా ఉండటంతో మార్కెట్లు పెద్దగా పడిపోకుండా నిలదొక్కుకున్నాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 118.96 పాయింట్లు నష్టపోయి 81,785.74 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 44.80 పాయింట్ల నష్టంతో 25,069.20 వద్ద ముగిసింది. యూఎస్ ఫెడ్ సమావేశంపై అనిశ్చితి, ఐటీ షేర్లలో లాభాల స్వీకరణ ఈ నష్టాలకు ప్రధాన కారణాలుగా మార్కెట్ విశ్లేషకులు తెలిపారు. అయితే, దేశీయంగా బలమైన వినియోగం, వాణిజ్య ఒప్పందాలపై ఆశలు, రాబోయే ఆర్థిక సంవత్సరంలో కంపెనీల ఆదాయాలు మెరుగుపడతాయన్న అంచనాలు మార్కెట్‌కు మద్దతుగా నిలిచాయి. సెన్సెక్స్ స్టాక్స్‌లో ఏషియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్ టీ వంటివి స్వల్ప లాభాలను నమోదు చేశాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఆటో సూచీలు నష్టపోయాయి. మరోవైపు, నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ఫిన్ సర్వీసెస్ స్వల్ప లాభాలతో ముగిశాయి. ప్రధాన సూచీలు ఫ్లాట్‌గా ఉన్నప్పటికీ, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు లాభపడ్డాయి. మార్కెట్ పడిపోయినప్పుడు కొనుగోలు చేయడం మంచి వ్యూహమని నిపుణులు సూచిస్తున్నారు.

## భారీగా పెరిగిన బంగారం ధరలు..!



ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా మహిళలు బంగారు అభరణాలు ధరిస్తారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లోని మహిళలందరూ బంగారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. అనేక రకాల డిజైన్లతో లక్షల్లో విలువ చేసే కమ్మలు, నెక్లెస్లు, బ్యాంగిల్స్ వంటివి కొనుగోలు చేస్తుంటారు. ఆడవాళ్లకు ప్రతిరోజూ షాపింగ్ చేసిన బోర్ కొట్టదనడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పవచ్చు. కాగా గోల్డ్ రేట్లు ఎప్పుడెప్పుడు తగ్గుతాయా? అంటూ మహిళలు వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు. కాస్త పసిడి ధరలు తగ్గుముఖం పట్టగానే బంగారం షాపుల్లో ఎగబడుతారు. అయితే ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ రేట్లతో మహిళల్లో ఓసారి ఉత్సాహం నెలకొనగా... మరోసారి నిరాశకు గురవుతుంటారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో బంగారం రేట్లు భారీగా పెరుగుతున్నాయి. కొంచెం తగ్గగానే డబుల్, ట్రిబుల్ ధర పెరుగుతుంది. ఇవాళ గోల్డ్ ప్రియులకు భారీ షాక్ తగిలింది. నిన్న 22 క్యారెట్లు.. 10 గ్రాముల బంగారం రూ. 1,01, 800 ఉండగా.. నేడు రూ. 800 పెరిగి రూ. 1,02,600 కు చేరింది. ఇక నిన్న 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ. 1,11, 060 గా ఉంది. నేడు రూ. 870 పెరిగి రూ. 1,11, 930 గా ఉంది. కాగా ఈ నేపథ్యంలో నిన్నటి ధరతో పోలిస్తే ఇవాళ పసిడి ధరల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.

## 26 శాతం క్షీణించిన వాణిజ్య లోటు



దేశ ఎగుమతులు వరుసగా రెండో నెలా పుంజుకున్నాయి. సోమవారం ప్రభుత్వ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఈ ఏడాది ఆగష్టులో దేశ ఎగుమతులు 6.7 శాతం పెరిగి 35.1 బిలియన్ డాలర్ల(రూ. 3.09 లక్షల కోట్ల)కు చేరుకున్నాయి. అంతకుముందు జూలై నెలలో ఇవి 37.24 బిలియన్ డాలర్లు(రూ. 3.28 లక్షల కోట్లు) గా ఉన్నాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. దిగుమతులు 10.1 శాతం తగ్గి 61.6 బిలియన్ డాలర్ల(రూ. 5.43 లక్షల కోట్ల)కు చేరుకున్నాయి. దీంతో ఆగస్టులో భారత వాణిజ్య లోటు 26.5 బిలియన్ డాలర్లు(రూ. 2.34 లక్షల కోట్లు)గా ఉందని, అంతకుముందు నెలలో ఇది 27.35 బిలియన్ డాలర్లు(రూ. 2.41 లక్షల కోట్లు)గా నమోదైంది. గతేడాది ఆగష్టులో నమోదైన వాణిజ్య లోటు 35.64 బిలియన్ డాలర్ల(రూ. 3.14 లక్షల కోట్ల)తో పోలిస్తే ఈసారి 25.7 శాతం క్షీణించింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న పాలసీ సవాళ్ల మధ్య భారత ఎగుమతులు మెరుగ్గా రాణించాయని వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్ అన్నారు.

## నట్టేట ముంచేస్తున్న 'స్టార్ హెల్త్'.. తీవ్ర ఆందోళనలో పాలసీదారులు




వైద్య ఖర్చులు పెరుగుతున్న ఈ రోజుల్లో ప్రజలు క్యాష్‌లెస్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలను ఎక్కువగా ఎంచుకుంటున్నారు. అత్యవసర సమయంలో ముందుగా డబ్బు చెల్లించాల్సిన అవసరం లేకుండా ఇన్సూరెన్స్ కంపెనీ నేరుగా హాస్పిటల్ బిల్లులు భరించే అవకాశం ఉండటంతో పాలసీదారులు ఆర్థిక భారం నుంచి తప్పించుకునే అవకాశం ఉందని భావించి వేలాది రూపాయలు చెల్లించి ఈ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుంటున్నారు. నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో తక్షణ చికిత్స పొందే సౌకర్యం, పేపర్‌వర్క్ తగ్గింపు, అనుకోని ఖర్చుల భయం లేకపోవడం, కుటుంబ ఆర్థిక స్థితి కాపాడుకోవడం వంటి కారణాల వల్లే వీటి డిమాండ్ రోజురోజుకీ పెరుగుతోంది. అయితే, ఇలాంటి వారి అవకాశాన్ని సొమ్ము చేసుకుంటున్న స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్.. పాలసీదారులకు మాత్రం సేవలు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందుతోంది. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీదారులు క్లెయిం చేసుకునే సమయంలో చికిత్సల ధరలను తగ్గించాలంటూ ఒత్తిడి చేయడం, డాక్టర్ల క్లినికల్ నిర్ణయాలపై అసంబద్ధమైన ప్రశ్నలతో పాటు నగదు రహిత క్లెయింలకు ఆమోదం తెలిపి తుది బిల్లులో అడ్డమైన కోతలు విధించడం వంటి చర్యలతో పాటు నగదు రహిత చికిత్సలను అకస్మాత్తుగా ఉపసంహరించుకోవడం చేస్తున్నట్లు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. దీంతో క్యాష్ లెస్ చికిత్స కోసం స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకున్న పాలసీదారులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ తీరు ఆది నుంచి ఇలాగే ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్టార్ హెల్త్ వ్యవహారంపై అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఇండియా (ఏ.హెచ్.పీ.ఐ) ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. . ఈ సంస్థను నమ్మి హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకున్న అనేకమంది పాలసీదారులను మోసం చేస్తోందని ఏ.హెచ్.పీ.ఐ ఆరోపించింది. దీంతో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ విధానాలపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని వైద్యవర్గాలు కోరుతున్నాయి. అనేక మంది పాలసీదారులు సైతం ఈ సంస్థ తీరుపై ఫిర్యాదులు చేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే స్టార్ ప్రతినిధులకు ఫోన్ చేసి తమ ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారు. వెంటనే వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకు ప్రయత్నిస్తున్నారు. అక్రమ పద్ధతులను అవలంబిస్తోందని ఆరోపిస్తూ.. సంస్థకు సంబంధించిన క్యాష్ లెస్ సేవలను అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఇండియా (ఏ.హెచ్.పీ.ఐ) రద్దు చేసే అవకాశం ఉంది. ఇదే విషయంపై ఆసుపత్రుల సంఘం తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. 15,000కు పైగా ఆసుపత్రులకు ప్రాతినిధ్యం వహించే ఏ.హెచ్.పీ.ఐ.. స్టార్ హెల్త్ సంస్థతో సెప్టెంబర్ 22లోగా ఒక ఒప్పందం కుదరకపోతే, ఆ రోజు నుంచి పూర్తిగా స్టార్ హెల్త్ పాలసీదారులకు క్యాష్ లెస్ సేవలను నిలిపివేస్తామని స్పష్టం చేసింది. గతంలో, బజాజ్ అలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థలు కూడా ఏ.హెచ్.పీ.ఐతో ఇలాంటి సమస్యలను ఎదుర్కొన్నాయి. అయితే చర్చల ద్వారా ఆ సమస్యలను పరిష్కరించుకున్నాయి. కానీ స్టార్ హెల్త్ తీరు మాత్రం సక్రమంగా లేదని ఏ.హెచ్.పీ.ఐ భావిస్తోంది. రోగులకు సరైన సేవలు అందించేందుకు ఆసుపత్రులు తమ వంతు ప్రయత్నం చేస్తూనే ఉంటాయని... కానీ స్టార్ హెల్త్ లాంటి సంస్థల తీరు వల్ల రోగులు, ఆసుపత్రులు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతోందని ఏ.హెచ్.పీ.ఐ చెబుతోంది.

## ఇకపై ఉబర్‌లో హెలికాప్టర్ బుకింగ్స్..! వచ్చే ఏడాది అందుబాటులోకి వచ్చే చాన్స్




ప్రముఖ దిగ్గజ టాక్సీ సేవలందించే యాప్ ఉబర్ లో కొత్త సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటి వరకు కారు, బైక్, ఆటో మాత్రమే బుక్ చేసుకునే అవకాశం ఉండేది. వీటితో పాటు యాప్‌లో హెలికాప్టర్ బుకింగ్స్ అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది. గతంలో ఈ సర్వీస్ కేవలం ఇటలీలో మాత్రమే అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం అత్యధిక జనాభా కలిగిన నగరాల్లో హెలికాప్టర్ రైడ్ అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది. ఉబర్‌లో కస్టమర్లకు హెలికాప్టర్ రైడ్‌లను అందించాలని యోచిస్తున్నామని శాన్ ఫ్రాన్సిస్కోకు చెందిన కంపెనీ తాజాగా ఒక ప్రకటనలో తెలిపింది. దీని కోసం, ఉబర్ ఎలక్ట్రిక్ ఎయిర్ టాక్సీల తయారీ సంస్థ జాబీ ఏవియేషన్‌తో జతకట్టి వచ్చే ఏడాది (2026)లో సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిసింది. జోబీ బ్లేడ్ ఎయిర్ మొబిలిటీని %వి%125 మిలియన్ల ఒప్పందంలో భాగంగా ఈ విషయం చోటుచేసుకుంది. ఈ అంశంపై జాబీ వ్యవస్థాపకుడు, సీఈఓ అయిన జోబెన్ బెవిర్ట్ మాట్లాడుతూ.. ఉబర్ కస్టమర్లకు విమాన ప్రయాణాన్ని పరిచయం చేయడానికి తాము ఉత్సాహంగా ఉన్నామని వెల్లడించారు. జోబీ ప్రతినిధి సీబీఎస్ మనీవాచ్‌తో మాట్లాడుతూ.. రూట్లు, ధరల గురించి కంపెనీ ఇంకా ఖరారు చేయలేదని, అయితే విమానాశ్రయ కనెక్షన్లు వినియోగదారులకు ఆకర్షణీయంగా ఉంటాయని తెలిపారు.

## పబ్లిక్ ఇష్యూ యోచనలో మెడికవర్ హాస్పిటల్

వచ్చే ఏడాది తమ సంస్థను ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు తెచ్చే యోచనలో ఉన్నామని మెడికవర్ హాస్పిటల్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) అనిల్ కృష్ణ వెల్లడించారు. సంస్థ వ్యాల్యూయేషన్ ఒక బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8800) ఉండొచ్చని అంచనా వేస్తున్నామన్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనిల్ కృష్ణ మాట్లాడుతూ.. సంస్థ విస్తరణ ప్రణాళికలను ప్రకటించారు. ప్రస్తుతం తమకు 23 హాస్పిటల్స్ ఉన్నాయని.. మంగళవారం సికింద్రాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించడం ద్వారా 24కు చేరనున్నాయని వెల్లడించారు. దీన్ని 100 కోట్ల పెట్టుబడితో.. 300 పడకలతో అందుబాలోకి తెచ్చామన్నారు. దీంతో మొత్తం పడకలు 5800కి చేరనున్నాయని చెప్పారు. త్వరలోనే ఫైనాన్షియల్ డిస్ట్రిక్ కోకాపేటలో మరో హాస్పిటల్ అందుబాటులోకి రానుందన్నారు. తమ సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో కార్యకలాపాలను కలిగి ఉందన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024–25)లో రూ.1850 కోట్ల టర్నోవర్ నమోదు చేశామని చెప్పారు. ప్రస్తుతం 2025–26లో రూ.2,000 కోట్ల మేర సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 6300 బెడ్లకు విస్తరించనున్నామని చెప్పారు. ఫైనాన్సియల్ డిస్ట్రిక్‌లో రూ.150 కోట్లతో తెస్తోన్న హాస్పిటల్‌లో 500 పడకల సామర్థ్యంతో రానుందన్నారు. దీంతో 25 ఆసుపత్రులకు చేరనున్నాయని చెప్పారు. భవిష్యత్తులో ప్రస్తుతం తాము కార్యకలాపాలు కలిగిన ఉన్న ప్రధాన నగరాలు సహా ద్వితీయ శ్రేణీ నగరాల్లో మరొన్ని కొత్త హాస్పిటళ్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

# బావిలోకి దూకి వృద్ధురాలు ఆత్మహత్య



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 16:**మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్‌లో నివాసం ఉంటున్న పిట్టల లక్ష్మి (65) అనే గృహిణి బావిలో పడి మృతి చెందారు. జీవితంపై విరక్తితోనే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతురాలి భర్త పిట్టల లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం, మంగళవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో ఆయన నిద్రలేచి చూడగా తన భార్య లక్ష్మి మంచం మీద కనబడకపోవడంతో. చుట్టుపక్కల వెతకగా, ఇంటికి సమీపంలో ఉన్న బావిలో ఆమె మృతదేహం కనిపించిందన్నారు. ఈ హఠాత్ పరిణామంతో తీవ్ర ఆందోళనకు గురైన లక్ష్మయ్య వెంటనే తన కుమారులకు మరియు పోలీసులకు సమాచారం అందించారు.

మృతురాలి చిన్న కుమారుడు పిట్టల రమేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో, తమ తల్లి లక్ష్మి గత ఒక సంవత్సర కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఆమె డయాలసిస్ పేషెంట్ అని, అలాగే బీపీ మరియు షుగర్ వంటి వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తమ తల్లికి నలుగురు కొడుకులు ఉండగా, పెద్ద కొడుకు గతంలో కిడ్నీ సమస్యతో చనిపోయాడని కూడా వివరించారు. ఈ దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు, కొడుకు మరణంతో మనస్థాపానికి గురైన తమ తల్లి ఈ విధంగా ఆత్మహత్యకు పాల్పడిందని తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. మృతురాలి మరణంపై చిన్న కొడుకు పిట్టల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్.ఐ రాజశేఖర్ తెలిపారు.

# ఆత్మహత్యకు యత్నించిన వృద్ధుడు క్షేమం

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత



**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 16 ,(ప్రజాబలం ప్రతినిధి)**తమను కొడుకు, కోడలు పట్టించుకోవడం లేదంటూ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆత్మ హత్యకు యత్నించిన వృద్ధుడు క్షేమంగా ఉన్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఒక ప్రకటనలో తెలిపారు. రుద్రంగి గ్రామానికి చెందిన అజ్మీరా విఠల్, తన భార్య తో కలిసి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చారు. తనను, తన భార్యను కొడుకు, కోడలు పోషించడం లేదంటూ గడ్డి మందు తాగాడు.

వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆ వృద్ధుడిని తన వాహనంలో జిల్లా కేంద్రంలోని గవర్నెంట్ జనరల్ ఆసుపత్రికి హుటాహుటిన తరలించాలని సూచించారు. వైద్యులు ఐ సీ యూ లో ఉంచి వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం ఆ వృద్ధుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, బీపీ, పల్స్ బాగానే ఉన్నాయని డీఎంహెచ్ఓ తెలిపారు. ఆరోగ్య బులిటెన్

# సిరిసిల్ల టాస్క్ రీజనల్ సెంటర్లో పలు టెక్నికల్ కోర్సులకు శిక్షణ - ఉపాధి కల్పనాధికారి రాఘవేందర్

## డిగ్రీ పాసైన అభ్యర్థులు సెప్టెంబర్ 20 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**రాజన్న సిరిసిల్ల జిల్లా,సెప్టెంబర్, 16. (ప్రజా బలం ప్రతినిధి)**టాస్క్ రీజనల్ సెంటర్లో పలు టెక్నికల్ కోర్సులకు శిక్షణ అందిస్తున్నామని ఉపాధి కల్పనాధికారి రాఘవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రంథాలయ కార్యాలయం లో ఉన్న టాస్క్ రీజనల్ సెంటర్ నందు పలు టెక్నికల్ కోర్సులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. జావా వెబ్ డెవలప్మెంట్ పైతాన్ సి ,సి ంం ,హెచ్ టి ఎం ఎల్ , సి ఎస్ ఎస్ ,జావా స్క్రిప్ట్, టాలీ విత్ జిఎస్టి, ఆప్టిట్యూడ్ రీజనింగ్ సాఫ్ట్ స్కిల్స్ పై కోచింగ్ అందిస్తామని తెలిపారు.జిల్లాలో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు సెప్టెంబర్ 20 లోపు టాస్క్ సెంటర్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని , టాస్క్ నందు శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు 7075522671, 9533308928 నెంబర్ నందు సంప్రదించాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

# సదాశివ పేట, సంగారెడ్డి మున్సిపాలిటీ లలో యాభై ఏళ్లకు సరిపడా పైప్ లైన్ల నిర్మాణం

## మున్సిపల్, పబ్లిక్ హెల్త్, అర్ డబ్ల్యు ఎస్, ఇరిగేషన్ అధికారుల తో టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సమీక్ష

సంగారెడ్డి సెప్టెంబర్ 16 సంగారెడ్డి, సదాశివ పేట మున్సిపాలిటీ ల పై జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మున్సిపల్, పబ్లిక్ హెల్త్, అర్ డబ్ల్యు ఎస్, ఇరిగేషన్ అధికారుల తో టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డి సమీక్ష నిర్వహించారు. సదాశివ పేట, సంగారెడ్డి మున్సిపాలిటీ లలో మిషన్ భగీరథ నీరు ఎర్రగా వస్తున్నాయి, నీటి నాణ్యత లేదనే ఫిర్యాదులు ఉన్నాయనీ అధికారులకు జగ్గారెడ్డి వివరించారు.ఈ సందర్భంగా సంగారెడ్డి , సదాశివపేట రెండు మున్సిపాలిటీ లలో కొత్త కాలనీల కు అవసరమైన పైప్ లైన్లు పై వివరాలు రెడీ చేయండని అధికారులకు సూచించారు. మంజీరా వాటర్ స్కీమ్ లో భాగంగా సదాశివపేట మున్సిపాలిటీ కి ఒక ఇంటెక్ వెల్, ఫిల్టర్ బెడ్ తో పాటు నాణ్యత గల పైప్ లైన్ లు ఏర్పాటు అలాగే ... సంగారెడ్డి మున్సి పాలిటి కి అదనంగా ఫిల్టర్ బెడ్, ఇంటెక్ వెల్ ఏర్పాటు చేయాలన్నారు. గతం లో సంగారెడ్డి మున్సిపాలిటీ లో నాలుగు వార్డులకు కలిపి ఒక ట్యాంక్ చొప్పున ఏర్పాటు చేశామని జగ్గారెడ్డి తెలిపారు..... ఇప్పుడు కూడా పెరిగిన కాలనీ లకు సరిపడా ట్యాంక్ ల ఏర్పాటు కు ప్రాజెక్ట్ లో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. యాభై ఏళ్లకు సరిపడా పైప్ లైన్ల నిర్మాణం ఉండాలని,. వచ్చే నెల 15 వ తేదీ లోపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉంటుంది, ఈ విషయం పై దామోదర్ రాజనర్సింహ తో సైతం మాట్లాడానన్నారు..... ఈనెల 30 వరకు మంజీరా సరఫరా కు సంబంధించి కన్సల్టెన్సీ ప్రతినిధులు పూర్తి ప్రాజెక్ట్ రిపోర్ట్ రెడీ చేయాలనీ, నేను నిర్మలా కలిసి ఈ ఎన్ సి నీ కలిసి ప్రాజెక్ట్ రిపోర్ట్ సబ్ మీట్ చేస్తామన్నారు. కొత్త కాలనీలకు సరిపడా నీరు అందించేందుకు అవసరమైన ట్యాంక్ ల నిర్మాణం చేయాలని ఆదేశించారు. అడ్జెస్ట్ మెంట్ మైండ్ తో , తాత్కాలిక ప్రతిపాదనలు తయారు చేయద్దు. రానున్న యాభై ఏళ్లకు సరి పడేలా డిజైన్ సిద్ధం చేయండి. సీఎం దగ్గర నుండి నిధులు తెస్తా, ప్రతిపాదనల విషయం లో అధికారులు కాంప్రమైజ్ కావద్దు అన్న జగ్గారెడ్డి ప్పేర్కొన్నారు.ఈ రెండు మున్సిపాలిటీ లకు మిషన్ భగీరథ నుండి కాకుండా, డైరెక్ట్ గా మంజీరా నీరు సరఫరా కావాలి,ఇదే నా టార్గెట్... ఏక కాలంలో రెండు గంటల పాటు మున్సిపాలిటీ మొత్తానికి మంజీరా నీరు రావాలి...... సదాశివపేట మున్సిపాలిటీ లో ఇప్పుడున్న జనాభా కు అదనంగా మరో యాభై వేల జనాభా కు సరిపడా ట్యాంక్ ల నిర్మాణం జరగాలని అన్నారు. రానున్న రెండు సంవత్సరాల లో ఈ రెండు మున్సిపాలిటీ లకు మంజీరా నీటి సరఫరా ప్రాజెక్ట్ పూర్తి కావాలన్నదే నా ఉద్దేశ్యమని, సదాశివ పేట మున్సిపాలిటీ కి డైరెక్ట్ గా సింగూర్ ప్రాజెక్ట్ నుండే 25 ఎం ఎల్ డి నీటి నీ తీసుకునేలా ఇరిగేషన్ ఈ ఎన్ సి కి, మున్సిపల్ సెక్రటరీ కి, ఇరిగేషన్ మంత్రి కి వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.అలాగే సంగారెడ్డి మున్సిపాలిటీ కి భవిష్యత్తు అవసరాలకు సరిపడేలా 50 ఎం ఎల్ డి నీటి నీ మంజీరా బ్యారేజ్ నుండి తీసుకునేందుకు సంభదిత ఉన్నతాధికారుల కు , మంత్రి కి లెటర్ లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు...... సదాశివ పేట మున్సిపాలిటీ కి ప్రస్తుతం రోజు కు గంటన్నర నీరు సరఫరా చేయాలంటే ఏం చేయాలి? అని అధికారులకు ప్రశ్నించారు. తాళ్ళపల్లి లోని 10 ఎం ఎల్ డి ఫిల్టర్ బెడ్ నుండి సంగారెడ్డి మున్సిపాలిటీ కి ప్రత్యేక లైన్ వేసి సరఫరా చేస్తే , ఇక్కడి కేటాయింపుల నుండి సదాశివపేట మున్సిపాలిటీ కి నీటి సరఫరా అడ్జెస్ట్ చేయొచ్చని అధికారులు జగ్గారెడ్డి కి తెలిపారు. అందుకోసం 10 కోట్లు కావాలని అధికారులు అడిగారు.ఈ సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గం లో నీటి సరఫరా కు ఉన్న చిన్న చిన్న ఇబ్బందులు, వినియోగం లో లేని ఓవర్ హెడ్ ట్యాంక్ లను పునరుద్ధరించేందుకు మరొక 5 కోట్ల నిధుల కోసం మంత్రి సీతక్క కు లెటర్ రాయాలని సమావేశం లో నిర్ణయించేరు...తాళ్ళపల్లి ఫిల్టర్ బెడ్ నుండి ప్రత్యేక లైన్ వేస్తే సంగారెడ్డి, కంది మండలాల్లోని 54 గ్రామాలకు మంజీరా నీటి సరఫరా చేయడం తో పాటు, సదాశివ పేట మున్సిపాలిటీ కి నీటి నీ అడ్జెస్ట్ చేయొచ్చునని,.... తాళ్ళపల్లి నుండి పైప్ లై న్ నిర్మాణానికి సంబంధించిన నిధుల కోసం మంత్రి సీతక్క కు లెటర్ ఇవ్వాలని .... సంగారెడ్డి , కంది మండలాల్లో నీ 18 తండాల్లో నీటి సరఫరా కు ఉన్న ఇబ్బందులు, సమస్యలపై సర్వే చేయాలని అధికారులను ఆదేసహించారు. సంగారెడ్డి నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు సంబంధించి గ్రామాల్లో , తాండాల్లో , కొత్త కాలనీల్లో అవసరమైన చోట ట్యాంక్ ల నిర్మాణానికి అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు చారు..... సీఎం తో పాటు మున్సిపల్ ఈఎన్సి కి లెటర్ ఇవ్వాలని,...రాజం పేట నుండి హాస్టల్ గడ్డ ఈద్గా వరకు రోడ్ నిర్మాణం కు , ఫిల్టర్ బెడ్ లో సి సి రోడ్డు నిర్మాణానికి దసరా తర్వాత శంకుస్థాన జరగాలి, వెంటనే పనులు ప్రారంభం కావాలనీ అధికారులకు జగ్గారెడ్డి ఆదేశించారు.

# న్యాయ అవగాహనా సదస్సు...




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ రోజు ప్రభుత్వ నూతన బాలుర ఉన్నత పాఠశాల , సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది,న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు,గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు.



విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు,ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య, ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నైకు తరలి వెళ్లిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 16** ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వేమెన్స్ ఫెడరేషన్(ఏఐఆర్ఆర్ఎఫ్) ఆధ్వర్యంలో రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు చెన్నైకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17,18 వ తేదీ లలో చెన్నైలో 60వ వార్షిక సర్వసభ్య సమావేశం కలదని,భారతీయ రైల్వేలలో డిజిటలైజేషన్ %a% పరివర్తనపై 2వ జాతీయ సమావేశం ఉందని తెలిపారు. అలాగే వారి న్యాయమైన డిమాండ్లు 8వ వేతన కమిషన్‌ను వెంటనే నియమించాలి అని,పెన్షన్ నిబంధనల స్క్రాప్ చెల్లుబాటు 2025, అలాగే12 సంవత్సరాల తర్వాత ప్రయాణ పునరుద్ధరణ,రైల్వే ఆసుపత్రి సౌకర్యాలను బలోపేతం చేయడం,18 నెలల బకాయిలు చెల్లించాలని వారు కోరారు. డివిజనల్ అధ్యక్షుడు డాక్టర్ జి ఎస్ బాబురావు. డివిజనల్ కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు. డివిజనల్ ట్రెజరర్ డి రాజేశ్వర్. డివిజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె సంగమయ్య. లతోపాటు అన్ని శాఖల ఆఫీస్ బేరర్లు దాదాపు 65 మంది డెలిగేట్లు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

# ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ



**సనత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్ )సెప్టెంబర్ 16** ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజమెత్తారు. మంగళవారం సికింద్రాబాద్ లోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సికింద్రాబాద్, అమీర్ పేట, ఖైరతాబాద్, ముషీరాబాద్ మండలాల పరిధిలోని 47 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ క్రింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తులం బంగారం ఇస్తామన్నారు... ఎప్పుడు ఇస్తారు అని అధికారులను ప్రశ్నించారు. అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాల ఆడబిడ్డ పెండ్లికి చేయూత అందించాలనే ఉద్దేశం తో కేసీఆర్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు అదనంగా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా నేటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన వివిధ రకాల హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడం మరిచారా ? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలనే ప్రజలు అడుగుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని విమర్శించారు. యూరియా కోసం రైతులు రోడ్ల పైకి వచ్చారని, కె సి ఆర్ ప్రభుత్వం లో ఈ పరిస్థితులు ఉండేనా అని అన్నారు. ప్రభుత్వ ఖజానా ఖాళీ అని, హామీలు అమలు చేయలేమని ప్రజల వద్దకు వెళ్ళి చెప్పే ధైర్యం ప్రభుత్వానికి ఉందా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కుర్మ హేమలత, టి. మహేశ్వరి, సూచిత్ర, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, తహసీల్దార్ పాండు నాయక్, రెవెన్యూ అధికారులు, బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ, హన్మంతరావు, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, శ్రీహరి, నరేందర్, లక్ష్మీపతి, నాగులు, మహేష్ యాదవ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి -సిపిఐ జిల్లా సమితి సభ్యులు సలేంద్ర సత్యనారాయణ



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 16:తెలంగాణ విలీన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు సలేంద్ర సత్యనారాయణ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మంగళవారం పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజు జెండాను ఆవిష్కరణ చేశారు, అదేవిధంగా సాయిధ పోరాట అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు, బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, మాట్లాడుతూ సెప్టెంబర్ 11 నుండి 17 వరకు గ్రామస్థాయి నుండి పట్టణ మండల కేంద్రాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తూ సాయుధ పోరాట చరిత్రను అమరవీరుల త్యాగాలను సెమినార్లు సదస్సులు సమావేశాలు నిర్వహించి నేటి సమాజానికి తెలిసే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. సెప్టెంబర్ 17 ముగింపు సభ హైదరాబాద్, రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ముగింపు సభకు పార్టీ ప్రజా సంఘాల శ్రేణులు జిల్లా వ్యాప్తంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం భుక్తి కోసం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి కార్యవర్గ సభ్యులు భీమనాధుని సుదర్శనం, సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజు, నాయకులు బండారి రాజేశం, జెట్టి మల్లయ్య, బియ్యాల పద్మ, సిహెచ్ పి శర్మ, మగ్రి కుమారస్వామి, జి సుదర్శన్ రెడ్డి, సి.వి రమణ, ఈ. రాజేశ్వరరావు, మస్క భూమయ్య, ఎం . వెంకటేశ్వర్లు, ఎం.డి రసూలు, జక్కన బోయిన సమేందర్, తాళ్లపల్లి వీరన్న, గజ్జల గోపాల్, పిట్టల రవి, గడ్డం సంతు, జి గోవర్ధన్, జంజీరాల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేత



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 16మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్ కి చెందిన శంకర్ గత కొన్ని రోజుల కిందట పక్షవాతం వచ్చి అనారోగ్యంతో బాధపడుతున్నాడు ఆయన టైలరింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు అతనికి భార్య ఇద్దరు పిల్లలు కుమార్తె వికలాంగురాలు ఒక కుమారుడు ఉన్నారు. శంకర్ గత ఆరు నెలలు గా అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా వారి కుటుంబం జీవన ఉపాధి కోల్పోవడంతో ఆ కుటుంబం పరిస్థితులు దయానికంగా మారాయి వారికి తినడానికి తిండి లేని పరిస్థితిల్లో ఉన్నారని తెలుసుకోని వారికి ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం నిత్యావసర సరుకులు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదరించు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటి మురళి, సిపతి రమేష్, వరద రాబర్ట్, తొగర్రి జోసఫ్, బుంగ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ జన్మదినం సందర్భంగా బుధవారం రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు.

## విజయవంతం చేయాలని పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ పిలుపు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర విభాగం భారీగా వేడుకలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుంది. ఈ క్రమంలో సెప్టెంబర్ 17 నుంచి 15 రోజుల పాటు సేవ పక్షం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ వెల్లడించారు. బుధవారం రోజున వేములవాడ రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మోడీ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. మోడీకి జన్మదిన శుభాకాంక్షలు ప్రతి ఒక్కరు తెలియజేయాలని, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, ఈ సందర్భంగా ప్రతాప్ రామకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి హనుమాన్లు, బిల్లా కృష్ణ హరి, రేగుల రాజ్ కుమార్, గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి, జవ్వాజి రాజశేఖర్, కటకం శ్రీనివాస్, కోలా దన్ను, అన్నం నరసయ్య, నేరెళ్ల సాయి, బుర్ర మనీష్, మెరుగు లక్ష్మీరాజం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పొనగంటి సంపత్ ను ఘనంగా సన్మానించిన మున్నూరు కాపు కులస్తులు



హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 16మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శిగా పొనగంటి సంపత్ ఎన్నికైన సందర్భంగా మోతుకులగూడెం మున్నూరు కాపు సోదరులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, అంజయ్య, శ్రీధర్, నీరటి సతీష్, దుర్గ రాము, మున్నూరు కాపు కులస్తులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ-2005 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి - రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి

### సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది

### ప్రజా సమాచార అధికారి ఆర్టిఐ పై సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలి

### సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన సమాచార కమిషనర్



రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 16: (ప్రజాబలం ప్రతినిధి )జిల్లాలో సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) 2005 ను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టం పై మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సమాచార హక్కు చట్టం కమిషనర్లు దేశాల భూపాల్, పీవీ శ్రీనివాస రావు, అయోధ్య రెడ్డి, మెహసిన పర్వీన్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం గత కొన్ని రోజులుగా నిర్లిప్తత ఏర్పడినట్లు భావం అందరిలో వచ్చిందని, 2 సంవత్సరాల పాటు ఆర్టిఐ కమిషనర్ నియామకం కాకపోవడంతో 17 వేల కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. పెండింగ్ కేసులను త్వరగా డిస్పోస్ చేయడంతో పాటు అధికారులలో ఉన్న నిర్లక్ష్యం తొలగించాలనే ఉద్దేశంతో జిల్లాల పర్యటన చేపట్టామని అన్నారు. మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం మొదలగు జిల్లాలో ఇప్పటి వరకు పర్యటించామని అన్నారు. ఆర్టిఐ చట్టం పై జిల్లా అధికారులకు అవగాహన కల్పించామని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పిలేట్ అథారటి, రెండవ అప్పిలేట్ అథారటి పేర్లు, ఫోన్ నెంబర్ లతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. 2005 పార్లమెంట్ ఆమోదించిన చట్టం ప్రకారం ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ తో పాటు సెక్షన్






4 (1) (%ఎ%) వివరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని, అటువంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకుని వస్తున్నామని అన్నారు. అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని,

ఎవరికి భయపడాల్సిన అవసరం లేకుండా ప్రజలు కోరిన సమాచారం నిర్ణీత సమయంలో అందించాలని అన్నారు. ఆర్టిఐ చట్టం ప్రకారం అవగాహనతో అమలు చేస్తే అక్రమాలు తగ్గిపోతాయని అన్నారు. ప్రజలు సమాచారం అధికంగా తెలుసుకోవడం వల్ల జరిగే మోసాల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు. సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. సమాజంలో వాచ్ డాగ్ లాగా సమాచార హక్కు చట్టం పని చేస్తుందని తెలిపారు . జిల్లా అధికారులు సమాచార హక్కు చట్టాన్ని తప్పనిసరిగా పాటిస్తూ పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, 2005 లో వచ్చిన సమాచార హక్కు చట్టం కారణంగా ప్రభుత్వ పాలనలో పారదర్శకత జవాబుదారితనం పెరిగిందని అన్నారు. మండల స్థాయిలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. ప్రతి కార్యాలయం కు వచ్చే ఆర్టిఐ దరఖాస్తుకు సకాలంలో సమాధానం అందించేలా అధికారులకు ఆదేశాలు అందించామని అన్నారు. ఆర్టిఐ చట్టం పై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని లక్ష్యంగా ఆర్టిఐ కమిషన్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు , బాధ్యతలు చట్టపరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. ఆర్టిఐ కమిషనర్లు అందించిన సూచనలు సలహాలను సిరిసిల్ల జిల్లా లోని ప్రజా సమాచార అధికారులు తూచా తప్పకుండా పాటించాలని, చిన్నచిన్న కారణాల వల్ల సమాచారం ఇవ్వని కేసులను త్వరగా డిస్పోస్ చేయాలని ఆదేశించారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత ఉంటుందని అన్నారు.

సమాచార హక్కు చట్టం కమిషనర్ లు మాట్లాడుతూ, ఆర్టిఐ చట్టం ప్రజల్లో తీసుకుని వెళ్ళేందుకు వారదులుగా ప్రభుత్వ అధికారులు సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్.టి.ఐ. చట్టం పై సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలని అన్నారు. 2005 లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం మన దేశంలో వచ్చిందని అన్నారు. ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా,ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం సెక్షన్ 21,22 ప్రకారం ఆర్టిఐ కమిషన్ చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు.

2 సంవత్సరాల పైగా ఆర్టిఐ కమిషన్ లేని కారణంగా సుమారు 15000 పైగా కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమిషన్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తగు వేగవంతమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలు లో నిర్లక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోస్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరి పోతాయని అన్నారు. ప్రపంచంలో భారతదేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ స్థానంలో ఉందని అన్నారు. మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు. మన అధికారులు అనవసరంగా భయాందోళనలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. సెక్షన్ 81(%ఐ%) ప్రకారం వ్యక్తిగత సమాచారం మాత్రమే ఇవవవద్దని, దీనిని దుర్వినియోగం చేయవద్దని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానానికి చేరుకోవాలని మన దేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రధమంగా సమాచార హక్కు చట్టం అమలు చేసే దిశగా ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ప్రజా సమాచార అధికారులకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. అనంతరం సమాచార హక్కు చట్టం సంబంధించి జిల్లా లో పెండింగ్ ఉన్న 134 కేసులను కమిషన్ సభ్యులు జిల్లా సమీకృత కార్యాలయ భవనంలో పరిశీలించి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల,వేములవాడ అదనపు ఎస్పీలు చంద్రయ్య, శేషాద్రిని రెడ్డి, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు,రాధాబాయి, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఫస్ట్ అప్పిలేట్ అధికారులు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు పోలీస్ అధికారులు సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల ఆపద బాంధవ్యుడు యలమందల జగదీష్

### మాదారపు నరసమ్మ కుటుంబానికి నిత్యవసర సరుకులు ఆర్థిక సాయం అందజేత



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాబలం** ఆపద సమయంలో ఆదుకున్న వారే నిజమైన ఆత్మీయులు అన్నారు మహానుభావులు. ఖమ్మం జిల్లా తల్లాడ గ్రామానికి చెందిన మాదారపు సైదులు ప్రమాదంలో మరణించడం ఆయనకు భార్య నలుగురు కుమార్తెలు ఉండడంతో విషయం తెలుసుకున్న నాయి బ్రాహ్మణుల సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు సహాయంగా మంగళవారం 3 వేల రూపాయల నిత్యవసర సరుకులు, 2 వేల రూపాయల ఆర్థికసాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. ప్రతి మనిషి సహాయం చేసే గుణం కలిగి ఉండాలని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం దైవ లక్షణం అన్నారు. ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి తన వంతుగా సహాయం అందించడం జరిగిందన్నారు. ఇలానే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు స్పందిస్తే ఆ కుటుంబానికి కొంతైనా ఆర్థిక భారం తీరి, భర్త లేని లోటు కూడా ఉండదనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు

## కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టండి

### కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి

### డిల్లీలో కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాంమోహన్ కు రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేసిన మంత్రి తుమ్మల

### భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఎయిర్ పోర్ట్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాబలం)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రా%శీ%మోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.మంగళవారం నాడు డిల్లీలో రా%శీ%మోహన్ నాయుడు ను కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం పై చర్చించారు కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేయగానే స్పందించి ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరపున ఫీజు బులిటీ సర్వే చేసినందుకు రా%శీ%మోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.ఫీజుబులిటీ సర్వే లో ప్రతిపాదిత స్థలం ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేశామని అక్కడ త్వరగా ఫీజుబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి రా%శీ%మోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు.

జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్ ఐటీసీ బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెం లో ఏర్పాటు చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బిడ్డైన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారూా

## విద్యార్థులతో వెట్టి చాకిరి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండల పరిధిలో గల, కోడూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో,ఉపాధ్యాయులు, విద్యార్థులచే సోమవారం వెట్టిచాకిరి చేయించారు, విద్యార్థుల కోసం అక్షయపాత్ర ద్వారా వచ్చిన, మధ్యాహ్న భోజనం అనంతరం, మిగిలిన భోజనాన్ని, విద్యార్థులచే పారవేయించారు, అంతేకాకుండా, ప్రతిరోజు పాఠశాలలో విద్యార్థులచే తరగతి గదులను శుభ్రం చేయిస్తున్నారని, గ్రామస్తులు ఆరోపించారు, రోజురోజుకు పాఠశాలల్లోని, ఉపాధ్యాయులు పనులను చేయించడం షరా మామూలే అయి పోయింది, ఈ విషయం పై అధికారులకు తెలిపిన, చూసి చూడనట్లుగా వ్యవహరించడం గమనార్హం, మండల తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, తదితర అధికారులు రోజు చూస్తూ వెళ్తున్నారు తప్ప, ఉపాధ్యాయులకు ఇలా విద్యార్థులచే పనులు చేయించడం తప్పని చెప్పడం లేదు, ఇదంతా మండల అధికారులకు తెలిసే నడుస్తుందని, పలువురు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, విద్యార్థులతో పని చేయించకుండా, చూసుకుంటే మంచిదని, లేదంటే తాము కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని, పలువురు కోడూరు గ్రామ యువకులు అధికారులను హెచ్చరించారు......

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

### చౌటాకూర్ మండల తహసీల్దార్ అనుదీప్




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** చౌటకూర్ మండల ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని, మండల తహసీల్దార్ అనుదీప్, అన్నారు, మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా మండలంలోని ఆయా శాఖల అధికారులు, ప్రజావాణిలో పాల్గొని, ప్రజలు అందజేసిన దరఖాస్తులను, తహసిల్దార్ అనుదీప్ స్వీకరించారు, అనంతరం మండల తహసిల్దార్ అనుదీప్, మాట్లాడుతూ, మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, విద్యుత్ శాఖ (ఏఈ )సాయిరాఘవ, (ఎంఈఓ) అనురాధ, వ్యవసాయ అధికారిని ప్రవీణ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.....

## గ్రామంలో సమస్యలు లేకుండా చూడాలి

### డిపిఓ సాయిబాబా



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** చౌటకూర్ మండల పరిధిలోని సరాఫ్ పల్లి గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని, జిల్లా పంచాయతీ అధికారి ( డిపిఓ) సాయిబాబా అన్నారు, సరాప్ పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించిన అనంతరం, జిపి కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు, అనంతరం గ్రామంలోని వైకుంఠధామం, డంపింగ్ యార్డ్ లను ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనులు సక్రమంగా జరుగుతున్నాయా, ఇప్పటివరకు ఎంతమంది లబ్ధిదారులు ఇండ్లు కట్టుకున్నారని, పంచాయతీ కార్యదర్శివి అడిగి తెలుసుకున్నారు, అదేవిధంగా త్రాగునీటి సమస్య, మురికి కాలువల పరిశుభ్రత, వీధి దీపాల సమస్య లేకుండా చూసుకోవాలని, పంచాయతీ కార్యదర్శి కృష్ణ,కు సూచించారు, ఈ కార్యక్రమంలో శివంపేట, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, చౌటకూర్, కార్యదర్శి సందీప్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.....

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు మరియు 1000/- జరిమానా.

### జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదు, శిక్షలతోనే సమాజంలో మార్పు.

### నిందితుడికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను, పి పి, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** హత్యకు కారణమైన నిందితుడికి జీవిత ఖైదు, 1000/- రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి నీరజ మంగళవారం రోజున తీర్పు వెల్లడించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ తెలిపారు.

జిల్లా ఎస్పీ తెలిపిన వివరాల మేరకు జూలపల్లి



మండలం తేలి కుంటకు చెందిన మరి పెల్లి రాజయ్య తండ్రి మల్లయ్య (64) అనే వ్యక్తి వేములవాడ శివారులోని మామిడి తోటలో తోట కాపరిగా పని చేసుకుంటున్నాడు. అతనితోపాటు మంత్రి ఆనందం తండ్రి నరసయ్య, నివాసం చింతల్టానా కూడా తోటలో తోట కాపరిగా పనిచేస్తున్నాడు, పని విషయంలో రాజయ్య మరియు ఆనందం మధ్య ఎప్పుడూ గొడవ జరిగేది, తోట పని మరియు వంట పని రాజయ్య ఒక్కడే చేసేవాడు, ఇట్టి విషయంలో రాజయ్య ఆనందమును తిట్టేవాడు, రాజయ్య తిడుతున్న విషయం ఆనందం మనసులో పెట్టుకొని రాజయ్యను చంపాలనే ఉద్దేశంతో తేదీ :29-04-2024 రోజున రాత్రి రాజయ్య గది బయట తింటున్న సమయంలో ఆనందం అప్పటికే రెడీగా పెట్టుకున్న ఇనుప పారతో రాజయ్య తలపై బాధి చంపాడు.

ఈ కేసులో రాజయ్య కొడుకు అయినటువంటి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ కేసు నమోదు చేసి నిందితుడుని రిమాండ్ కు పంపించడం జరిగింది. తర్వాత సిఐ వీరప్రసాద్ కేసు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జి షీటు దాఖలు చేయడం జరిగింది.

కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్లు కోర్టులో 16 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడైన ఆనందంకి జీవిత ఖైదీతో పాటు 1000/- రూపాయల జరిమానా విధించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరు శిక్ష నుండి తప్పించుకోలేరని, శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారి వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేసులో నిందితులకు శిక్ష పడడంలో కృషి చేసిన విచారణ అధికారి సిఐ వీరప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు, కోర్టు కానిస్టేబుల్ మహేందర్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# మైక్రో బ్రూవరీ బీర్ల తయారీ యూనిట్స్ లైసెన్స్ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలి నానబాల రామకృష్ణ




**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాబలం)** ఖమ్మం భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదామని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఈగల్, నార్కోటిక్ ,ఎన్ఫోర్స్మెంట్ వింగ్,ఎలైట్ యాక్షన్ గ్రూప్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అధికారులను సస్పెండ్ చేయాలని ఫార్మా, కెమికల్ పరిశ్రమల పేరిట డ్రగ్స్ దందాకు పాల్పడుతున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నానబాల రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత యువజన సంఘం ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నానబాల రామకృష్ణ మాట్లాడుతూ. రాష్ట్రంలో చాప కింద నీరులా ప్రవహిస్తున్న డ్రగ్స్ దందా కోట్ల రూపాయల మాఫియాగా ఎదుగుతుంటే డ్రగ్స్ నిర్మూలన కోసమే ఏర్పడిన ఈగల్, నార్కోటిక్ ,ఎన్ఫోర్స్మెంట్ వింగ్,ఎలైట్ యాక్షన్ గ్రూప్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ వంటి సంస్థలు ఏం చేస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాలను నిర్మూలించాలని,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పరిశ్రమలలో ప్రభుత్వం తక్షణమే విస్తృత తనిఖీలు చేపట్టాలని, డ్రగ్స్ తయారు చేస్తున్న, సరఫరా చేస్తున్న దుర్మార్గులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా స్టాప్ డ్రగ్స్ -స్టాప్ స్పోర్ట్స్ పేరిట సెప్టెంబర్ మాసం అంతటా రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు, ఇందులో భాగంగానే ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం అధికారికి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ గవర్నమెంట్ తీసుకొచ్చినటువంటి మైక్రో బ్రూవరీ బీర్ షాపుల టెండర్లను వెంటనే రద్దు చేయాలని డ్రగ్స్ అంతం మనందరి బాధ్యత అంటూ ప్లకార్డులు చేతబూని నిరసన తెలియజేస్తూ అనంతరం డ్రగ్స్ ను నిర్మూలించాలని నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా హైదరాబాదులో గల చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో కోట్లు విలువ చేసే డ్రగ్స్, సంబంధిత కెమికల్స్ పట్టుబడటం సిగ్గు చేటు అని ఇది పూర్తిగా మన రాష్ట్ర నిఘా వ్యవస్థ వైఫల్యంగా బావించాలన్నారు. అలాగే బోయినపల్లి లో స్కూల్ యాజమాన్యం ఒక రూమ్ లో డ్రగ్స్ తయారు చేస్తూ కోట్ల రూపాయలు సంపాదిస్తూ ఉన్నది ఈ యొక్క స్కూల్స్ యాజమాన్యాలు డబ్బుల కోసం కక్కుర్తి పడుతూ ఈ విధంగా యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న స్కూల్స్ పై చట్ట పరమైన చర్యలు తీసుకున్న ఎటువంటి ఫలితం లేకుండా పోతుందని డ్రగ్స్., షహీద్ భగత్ సింగ్ సెప్టెంబర్ 28న మన దేశంలో జన్మించారని, దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా, భవిష్యత్తు తరాల కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి వీరోచిత పోరాటాలు చేసి వీరమరణం పొందరన్నారు. కానీ, భగత్ సింగ్ కలలుగన్న స్వరాజ్య ఆకాంక్షలకు అనుగుణంగా నేటి విద్యార్థులు,యువత పయనుంచడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశానికే ఆదర్శప్రాయుడైన భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత చెడు మార్గాలను,చెడు అలవాట్లను విడనాడాలని వారు పిలుపుని

చ్చారు. అతి తక్కువ సమయంలో యువకులను లోబరచుకొని, యువతను నిర్వీర్యం చేసే డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన వ్యక్తులు, కుటుంబాలు తద్వారా సమాజమే సంక్షోభానికి గురవుతుందని, వీటిపట్ల కఠినంగా వ్యవహరించి డ్రగ్స్ నిర్మూలనలో తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిదేనని వారు డిమాండ్ చేశారు. చర్లపల్లిలోని వాగ్దేవి ల్యాబ్ యాజమాన్యాన్ని ప్రధాన నిందితుడు శ్రీనివాస్, విజయ్ ఓలేటి, తానాజి పట్వారీ తదితరులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. రాష్ట్రంలో అనుమతి లేని కెమికల్ ,ఫార్మా ఇతర కంపెనీలపై దృష్టి పెట్టాలని అనుమతి లేని ఫ్యాక్టరీల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల ఏర్పాటు చేసుకోవడానికి

రెంట్ లకు, లీజుకు ఇస్తున్న యజమానులు బాధ్యతను మరువకుండా ఆయా పరిశ్రమల్లో ఏమి తయారు చేస్తున్నారో ముందుగా పరిశీలించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ ను అరికట్టడంలో చొరవ చూపిస్తున్నా ఆయా శాఖల అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అటువంటి అధికారులను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా చర్లపల్లి ఇండస్ట్రియల్ ప్రాంతంలో మహారాష్ట్ర థానేకు చెందిన క్రైమ్ బ్రాంచ్ పోలీసులు డ్రగ్స్ కోసం రెండ్రోజుల క్రితం సోదాలు నిర్వహించి, మెఫెడ్రోన్ అనే డ్రగ్ను పట్టుకున్నట్లు ప్రకటించారు. సుమారు 6 కేజీల మెఫెడ్రోన్ డ్రగ్, 35 వేల లీటర్ల రసాయనాలు, 950 కిలోల పౌడర్ పట్టుకున్నట్లు తెలిపారన్నారు. వాటి విలువ రూ.12వేల కోట్లు ఉంటుందని సంచలన ప్రకటన చేశారని. దీనిపై రాష్ట్ర నార్కోటిక్స్ బ్యూరో అధికారులు వివరణ ఇచ్చారని. అంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుబడలేదని, దొరికిన డ్రగ్స్ విలువ రూ.6 కోట్లు ఉంటుందని, ఈ కేసులో 13 మందిని అరెస్ట్ చేసి ట్రాన్సిట్ వారెంట్తో ముంబైకి తరలించినట్లు పేర్కొన్నారు.అయితే ఎంత మొత్తంలో దొరికిందో నిష్పక్షపాతంగా సమాజానికి తెలపాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్ ఉపాధ్యక్షులు కటుకూరి సతీష్ రెడ్డి రూరల్ మండలం నాయకులు మామిండ్ల కిరణ్ ,పి.ఉపేందర్ . సైదులు, అఖిల్ , ఫహీం, శేఖర్, మండే నవీన్ , సాయి, బెజవాడ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.




## సెప్టెంబర్ 17, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలి.

**బిజెపి వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు.**

**1948 సెప్టెంబర్ 17 తోనే తెలంగాణకు నిజమైన స్వాతంత్రం.**

**రజాకార్లను ఓడించిన ప్రజల వీరత్వం మర్చిపోలేనిది.**

**25 ఏళ్ల బిజెపి పోరాటం - విమోచన ఉద్యమ రజితోత్సవాల నిర్వహణ.**

**మోడీ జన్మదినం సందర్భంగా వేములవాడలో రక్తదాన శిబిరాలు.**

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్. చెన్నమనేని వికాస్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం రోజున వేములవాడ పట్టణంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15, 1947 న భారత స్వాతంత్ర్యం సాధించిన, తెలంగాణ మాత్రం నిజాం, నియంతృత్వ, రజాకర్ల ఆకృత్యాల కింద నలిగిపోయిందని గుర్తు చేశారు. నిజాం రాజ్యంలో వందేమాతరం అంటే నేరమైందని, మనుషులను నిలబెట్టి కాల్చివేయడం, చెట్లకు కట్టి ఉరి తీయడం, మహిళలను అవమానించడం, హత్యలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు చేయడం వంటి దారుణాలు జరిగాయి అని పేర్కొన్నారు. నియంతృత్వాన్ని ఎదిరించిన ప్రజల వీరత్వం, సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్య సాహసం వల్లే 1948 సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విముక్తి సాధ్యమైంది అని తెలిపారు.

ఒక ప్రాంతానికి స్వేచ్ఛ లభించిన రోజంటే అది పండుగ జరుపుకోవాలని, అయితే తెలంగాణకు స్వాతంత్రం వచ్చిన ఈరోజు ప్రత్యేకత లేకుండా నేటి తరానికి తెలియకుండా ఉంచారని ఆయన విమర్శించారు. కర్ణాటక, మహారాష్ట్రలో విమోచన దినోత్సవాలను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తున్న, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులు సంతుష్టీకరణ రాజకీయాలకు లోనై వెనకడుగు వేశారని, డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు ఆరోపించారు.1998 లో బిజెపి తొలిసారి సెప్టెంబర్ 17న అధికారికంగా జరపాలని తీర్మానించిందని, సిహెచ్ విద్యాసాగర్ రావు నేతృత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయని, ఆ తర్వాత కూడా నల్లు ఇంద్రసేనారెడ్డి, బండారు దత్తాత్రేయ, కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగాయని వివరించారు.2014 లో రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలు అధికారికంగా విమోచన దినోత్సవం జరుగుతుందని భావించారని, కానీ కెసిఆర్, ఓవైసీల ఒత్తిడికి తలవోగ్గి తెలంగాణ ప్రజల ఆశలు వమ్ము చేశారని మండిపడ్డారు. రజాకర్ల వారసులైన ఎంఐఎం కు భయపడి కెసిఆర్ స్వరం మార్చారని, రేవంత్ రెడ్డి సర్కారు కూడా పక్కదారి పట్టించే ప్రజా



పాలన దినోత్సవం పేరుతో వేడుకలు నిర్వహిస్తుందని విమర్శించారు.2017 లో అమిత్ షా,2018 లో రాజ్ నాథ్ సింగ్ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారని, చివరకు2022 లో ప్రధాని నరేంద్ర మోడీ సర్కారు చొరవతో తొలిసారి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం జరిపిందని తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో అమిత్ షా జాతీయ జెండా ఆవిష్కరించారని, అప్పటినుండి కేంద్రం ప్రతి ఏడాది వేడుకలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈసారి బిజెపి 25 ఏళ్ల ఉద్యమ రజితోత్సవం జరుపుకుంటుందని, నిజాం, రజాకార్లను ఎదిరించిన యోధులను స్మరించుకుంటూ సెప్టెంబర్ 17న ఘనంగా జరపాలని డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు పిలుపునిచ్చారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని వేములవాడ నియోజకవర్గంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని అందరు విస్తృతంగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేశం యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్, రాష్ట్ర ఎస్సీ మచ్చ ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, కొనరావుపేట మాజీ జెడ్పిటిసి అన్నపూర్ణ, జిల్లా కార్యదర్శి సురేందర్రావు, వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, అర్బన్ మండల అధ్యక్షుడు శేఖర్, రూరల్ మండల అధ్యక్షుడు బురుగుపల్లి పరమేష్, చందుర్తి మండల అధ్యక్షుడు విజేందర్, కోనరావుపేట మండల అధ్యక్షుడు బాలాజీ, రుద్రంగి మండల అధ్యక్షుడు వేణు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సంటి మహేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కృష్ణస్వామి, రాకేష్, గొట్టే రామ్ చందర్, లింగంపల్లి శంకర్, రాజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న సన్నిధిలో ప్రముఖ సింగర్ వరం.

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి స్వామి ఆలయాన్ని మంగళవారం రోజున ప్రముఖ తెలుగు గాయని వరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానికి ముందుగా కోడె మొక్కలు చెల్లించుకున్నారు. అందర్నీ చల్లగా చూడు స్వామి అంటూ ఆమె వేడుకున్నట్లు తెలిపారు. అర్చకులు ఆశీర్వదించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఎదురుచూసిన స్వప్నం, సాకారం అవుతున్న సమయం.

**కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చొరవతో మూడు ప్రాజెక్టులకు ఆమోదం.**

**వేములవాడ- సిరికొండ రోడ్డు నిర్మాణానికి 23 కోట్లు మంజూరు.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), కరీంనగర్** పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో గన్నేరువరం-కొత్తపల్లి, వేములవాడ- సిరికొండ, ఆర్నకొండ - మల్యాల ప్రాంతాల ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతున్న సమయం ఆసన్నమైంది. ఈ మూడు ప్రాంతాల ప్రజలకు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఊహించని తీపి కబురు తీసుకొచ్చారు. గన్నేరువరం ప్రజల చిరకాల కోరిక మానేరు నదిపై హై లెవెల్ వంతెనను నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం 77 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది. అట్లాగే చొప్పదండి నియోజకవర్గం లోని ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు విస్తరణ పనుల కోసం 50 కోట్ల రూపాయలను మంజూరు చేయించారు. దీంతోపాటుగా వేములవాడ నుండి సిరికొండ వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం 23 కోట్ల నిధులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ పట్టణం నుండి సిరికొండ వరకు దాదాపు 76 కిలోమీటర్ల ప్రయాణం. ఇందులో వేములవాడ నుండి దాదాపు 18.2 కిలోమీటర్ల మేరకు రోడ్డును నిర్మించాలనేది ఈ ప్రాంత ప్రజల 20 సంవత్సరాల కల, ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రజల నుండి ఈ డిమాండ్ వస్తూనే ఉంది. వివిధ రూపాల్లో ఈ ప్రాంత ప్రజలు ఆందోళనలు చేసి అలసిపోయారు. అధికారుల, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయారు. ప్రజా సంగ్రామ యాత్ర సందర్భంగా బండి సంజయ్ కుమార్ వేములవాడ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న సమయంలో స్థానిక ప్రజలను వెంటబెట్టుకుని బిజెపి నాయకులు ఆయనను కలిసి ఈ రోడ్డు గురించి ప్రస్తావించారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పనిసరిగా ఈ రోడ్డును విస్తరిస్తామని అప్పట్లో బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. కానీ ఎన్నికల్లో బిజెపి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాలేదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ప్రజలు ఆశలు వదులుకున్నారు. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ కుమార్ పార్లమెంటు నియోజకవర్గం లోని రోడ్ల విస్తరణ, నిర్మాణ పనులకు సంబంధించి అనేక ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపారు. అందులో ప్రధానంగా వేములవాడ నుండి సిరికొండ వరకు రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. ఇటీవల కేంద్రమంత్రి గడ్కరీ ని కలిసి ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. సానుకూలంగా స్పందించిన గడ్కరి 23 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణ పలుకు పూర్తయితే కరీంనగర్ నుంచి నిజామాబాద్ జిల్లాకు వెళ్లేందుకు దగ్గర మార్గం కానుంది. సిరిసిల్ల జిల్లా నుంచి నిజామాబాద్ మరొక రాచమార్గం కాబోతుంది. వేములవాడ, మల్లారం, హనుమాజీపేట, ఎనుగంటి, బండపల్లి, బావు సాయి పేట, పట్టిమల్ల, మర్రిమడ్ల, చీమన్ పల్లి, సిరికొండ వరకు వెళ్లే అవకాశం ఉంది. వేములవాడ రాజన్న ఆలయానికి వచ్చిన వారంతా నిజామాబాద్ జిల్లాకు కూడా వెళ్లే అవకాశం ఈ రోడ్డు మార్గంలో కలుగుతుంది. ఆశలు వదులుకున్న రోడ్డుకు ఆమోదంతో తీపి కబురు అందించడంతో ఈ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# మర్పల్లి మండలంలో 16 విడత సామాజిక తనిఖీ

## 12 కోట్ల రూపాయల పని కల్పించడం జరిగింది



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 16( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి/ మర్పల్లి మండలంలో 16వ విడత సామాజిక తనిఖీ 12 కోట్ల రూపాయలు వివిధ పనులకు ఉపాధి హామీ కూలీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు 30 వేల రూపాయలు పెనాల్టీ కింద వివరాలు పరిశీలిస్తూ జిపి ప్రకారం వేయడం జరిగింది ఈ విధముగా నిర్వహించిన తనిఖీ అన్ని 1 లక్ష 4 వేల16 రూపాయలు రికవరీ చేయవలసిందిగా కమిషనర్ ఆఫీసు అకౌంట్ నందు జమ చేయవలసిందిగా మండల స్థాయి అధికారులు ఆదేశించారు అదేవిధంగా పనులకు అన్ని గ్రామాల యందు గ్రామసభలు నిర్వహించి 15.09.2025.



మర్పల్లి మండల కార్యాలయంలో ప్రజావేదిక ఓపెన్ ఫోరం నిర్వహించడం జరిగింది ఇట్టి ఓపెన్ ఫోరంకు ప్రిసైడింగ్ అధికారిగా వికారాబాద్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విశిష్ట ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ మహేందర్ రెడ్డి వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు మరియు ఈ కార్యక్రమంలో అంబుడ్స్ మెన్ రాములు అడిషనల్ పీడీ సరళ మేడం ఏవీఎం భార్గవి ఎంపీడీవో జయరాం రాజ మల్లయ్య మరియు ప్రజా ప్రతినిధులు ఎస్ఆర్పి ముత్తు ఎంపీ ఓ శ్రీనివాస్ ఏపీఓ అంజి రెడ్డి అందరూ పంచాయతీ సెక్రటరీలు టిఏలు అందరూ క్షేత్ర సహాయకులు డిఆర్పీలు పిఆర్పీలు ఉపాధి హామీ హక్కుదారులు రైతులు మొదలగు వారు పాల్గొన్నారు

# వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులు కమ్యూనిస్టులే.

## సెప్టెంబర్ 17 వారోత్సవాల ముగింపు సభను విజయవంతం చేయండి.

## మతోన్మాదులకు మాట్లాడే హక్కు లేదు.



**బోయినపల్లి, ( ప్రజాబలం ),** ప్రభుత్వం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్మృతి వనం ఏర్పాటుచేసి పోరాట చరిత్రను యువతకు తెలియ చెప్పాలి.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ముగింపు సభ బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఆర్డీవో కార్యాలయం నుండి, అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ కార్యక్రమం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండల, గ్రామాలనుంచి పెద్ద ఎత్తున కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, అభిమానులు, మేధావులు, కార్మిక వర్గాల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బోయినపల్లి మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ విజ్ఞప్తి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామంచా అశోక్, మండల నాయకులు కుడుకల గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల బాగోగులు చూడటం లేదని ఆర్డిఓ కి ఫిర్యాదు

## మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని అధికారులు విచారణ

## వృద్ధుల చట్టంపై అవగాహన



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 16** జమ్మికుంట మండలం మాచినపల్లి గ్రామానికి చెందిన పర్లపెల్లి శంకర్ తండ్రి పర్లపెల్లి ఎల్లయ్య గత నాలుగు సంవత్సరాల క్రితం శంకర్ చనిపోవడం జరిగింది. శంకర్ భార్య గత సంవత్సరం నుండి ఎల్లయ్య పోషణ బాగోగులు చూడటం లేదని ఆర్డిఓ కి ఫిర్యాదు చేయడం జరిగింది. నెలకు 5000/– రూపాయలు పోషణ నిమిత్తం ఇవ్వాలని కోడలు కి ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయమై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని అధికారులు విచారణ చేపట్టారు. తన కోడలు ఆర్డీవో ఆదేశాలు అనుసరించడం లేనందున అధికారులు, ఆర్డీవో ఆదేశాలు అనుసరించాలి అని,తెలియజేస్తూ వృద్ధుల చట్టంపై అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఐ. సత్యనారాయణ, డివిసి కౌన్సిలర్ పద్మావతి మహిళా సాధికారత కేంద్రం,జెండర్ స్పెషలిస్ట్ ఈ శైలజ, పోలీస్ కానిస్టేబుల్స్ ఓ రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యారంగంలో విశిష్ట సేవలకు గాను శంకర్ యాదవ్ అరుదైన గుర్తింపు

## “ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు” ను ప్రదానం చేసిన యాదవ సంఘం

హైదరాబాదు సెప్టెంబర్ 15( ప్రజాబలం )విద్యారంగంలో విశిష్ట సేవలకు గాను శంకర్ యాదవ్ కు అరుదైన గుర్తింపు లబించింది. రెండు తెలుగు రాష్ట్రాల యాదవ్ సంఘాల తరపున ఆయనకు “ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు” ను ప్రదానం చేసిన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామినారాయణ గురుకుల యాజమాన్యం శంకర్ యాదవ్ గారిని అభినందిస్తూ, “మా సంస్థలో ఇలాంటి అద్భుతమైన అధ్యాపకులు సేవలందించడం మన సంస్థకు గర్వకారణమని పరమ పూజ్య సుఖ్ వల్లభ దాస్ జీ స్వామీజీ ,పరమ పూజ్య హరి వల్లభ దాస్ జీ స్వామీజీ , పరమ పూజ్య విశ్వదర్శన్ స్వామీజీ పాఠశాల సీఈఓ సతీష్ రెడ్డి గారు మరియు ప్రిన్సిపాల్ ఆర్. కె. ప్రవీణ్ కుమార్ గార్లు శంకర్ యాదవ్ కు అభినందనలు తెలిచేసారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆయన చేస్తున్న తపన అందరికీ స్ఫూర్తిదాయకం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్.బి.కృష్ణ యాదవ్ మరియు యాదవ సంఘ పోరాట సమితి, జాతీయ అధ్యక్షులు రాములు యాదవ్, సంఘము అధ్యక్షులు అల్లాడి శరత్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శంకర్ యాదవ్ మాట్లాడుతూ “ఈ గౌరవం నాకే కాదు, నా విద్యార్థులకు, సహచరులకు, మరియు నన్ను ప్రోత్సహించిన అందరికీ చెందింది” అన్నారు.సహచర అధ్యాపకులు, విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలియచేసారు

# క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ

**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 16:**మందమర్రి ఏరియా నుండి ఇండోర్ గేమ్స్ కు ఎంపికైన క్రీడాకారులకు మంగళవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్రీడా దుస్తుల పంపిణీ చేసారు. డబ్ల్యూ. పి.ఎస్ అండ్ జి. ఏ 2025–26 సంవత్సరమునకు గాను క్రీడాకారులు ఎంపిక కాగా వీరికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ క్రీడా దుస్తులను పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో ఏ.ఐ.టి.యూ.సి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ. పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఎం. కార్తీక్ సీనియర్ పి.ఓ. రవి, డిప్యూటి మేనేజర్ ఐటి. నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల మహా ధర్నాకు సంఘీభావం తెలిపిన విశ్రాంత ఉద్యోగులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 16:**ఆల్ ఇండియా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోల్ కతాలో జరుగుతున్న మహా ధర్నాకు మందమర్రి డివిజన్ కు చెందిన విశ్రాంత ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ కు పూలమాలవేసి మహా ధర్నాకు సంఘీభావంగా ధర్నాలో పాల్గొన్నారు. పెన్షనర్స్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు కరువు బత్యంతో కూడిన పెన్షన్ ఇవ్వాలని 2017లో దిగిపోయిన కార్మికులకు గ్రాచుటీ 20 లక్షలు అధికారులకు ఇచ్చిన విధంగా ఇవ్వాలని సిపిఎం ఆర్ఎంఎస్ కార్డు 25 లక్షలు ఇవ్వాలని దిగిపోయిన ఇల్లు లేని కార్మికులకు సొంత ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు రామ్ రవీందర్, రేణిగుంట కొమురయ్య, మాడగొని శంకర్, బొలిశెట్టి రాజయ్య, అన్నం మదునయ్య, తుంగపిండి శంకర్, దాసరి ఎల్లారం, దాసరి శంకర్, రామ్టెంకి సమ్మయ్య, కలవల లచ్చన్న, జి.రామచంద్ర, పుప్పాల రవి పాల్గొన్నారు.

# మందమర్రి ఏరియా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 16:**మందమర్రి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 61 వ వార్షిక క్రీడాల్లో భాగంగా ఔట్ డోర్ కబడ్డీ ఈవెంట్ స్థానిక సింగరేణి గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్. ఓ .టు జి.ఎం విజయ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి అండ్ ఎం.డి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని, సీనియర్ క్రీడాకారులు సంస్థలు పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని అన్నారు. ఈ క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీర దృఢత్వానికి తోడ్పడతాయని వారన్నారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సలేంద్ర సత్యనారాయణ బ్రాంచ్ సెక్రటరీ ఎ.ఐ.టి.యు.సి మందమర్రి ఏరియా, రమేష్ సీ.ఎం.ఓ ఏ.ఐ ప్రెసిడెంట్ మందమర్రి ఏరియా, ఎం.కార్తీక్ (సీనియర్ పి.ఓ, జి యం ఆఫీస్ )క్రీడల గౌరవ కార్యదర్శి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ , శాఖ శ్రీను జనరల్ కెప్టెన్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆయన రూటే సపరేటు

## నిత్యం ప్రజలతో మమేకం డివిజన్ అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న

## కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా దగ్గర ఉండి డెంగ్యూ మలేరియా వంటి వ్యాధుల నివారణకు స్మోక్ గన్ తో డివిజన్ లో స్మోక్ చేయించడం జరిగినది అంతేకాకుండా మురికి కాలువలు చెట్టుకొమ్మలు తొలగించుతూ డివిజన్ అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారు డివిజన్ మొత్తం కలియ తిరుగుతూ నేనున్నానంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిస్తున్నాడు ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, మున్సిపల్ సిబ్బంది నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com